RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 143 | గురువారం, 12 డిసెంబర్, 2024 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

# బీజేపీ ఆపరేషన్

- అమరావతి వయా తెలంగాణ!
- దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు
- ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది
- జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ
- బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది
- తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం



హైదరాబాద్


బీజేపీ పక్క వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల పైన గురి పెట్టింది. దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. దీంతో, జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ ప్రారంభించిం ది. బీజేపీ తీసుకున్న తాజా నిర్ణయం వెనుక ఆసక్తి కర సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది. జమిలికి వెళ్తే దక్షిణాది నుంచి సీట్లు పెంచుకునే ఎత్తుగడలు ప్రారంభించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో.. తెలంగాణలోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది.



## మంచు ఫ్యామిలీలో వివాదానికి ఫుల్‌స్టాప్?

- మనోజ్ మాటల్లో మతలబు అదేనా..
- నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మోహన్ బాబు ఫ్యామిలీ వార్
- ఆస్తి పంపకాల విషయంలో కుటుంబ సభ్యులు కూర్చుని మాట్లాడుతుండగా గొడవ జరగడంతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నట్లు ప్రచారం
- ఆ తర్వాత రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు

## సోషల్ మీడియా వేధింపులపై చర్యలు తీసుకోవచ్చు



- రాష్ట్రాలకు కేంద్రం క్లారిటీ..
- సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరులను దూషించటం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు
- కేసుల విషయంలో సంబంధిత చట్టంలోని సెక్షన్ ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలకు ఉపక్రమించవచ్చు.
- వ్యక్తుల డేటా, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ 2023 కూడా అమలులో ఉంది



## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్‌స్టేషన్

- ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..!
- సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నాం
- 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారు.
- ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి
- భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?



- రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ
- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం
- ఢిల్లీకి అందే మూటల మీద ఉన్న శ్రద్ధ.. మీరిచ్చిన మాట మీద లేదా.. రాహుల్‌గాంధీని నిలదీసిన కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీ స్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ .



## జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రభుత్వ ప్రతినిధి

- ప్రజాస్వామ్య పరిరక్షణకే అవిశ్వాసం
- చైర్మన్ రాజ్యసభ సమావేశాలు జరక్కుండా అడ్డుకుంటారు
- ఆయన ప్రవర్తన దేశ గౌరవానికి భంగం కలిగిస్తోంది
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తప్పనిసరై ఆయనపై అవిశ్వాస తీర్మానానికి నిర్ణయం తీసుకున్నాం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



## నేటి నుంచే సచివాలయంలో ‘ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్’ అమలు

హైదరాబాద్

ఈ నెల 12వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

# ఢిల్లీ కేంద్రంగా రేవంత్ మంత్రాంగం!

- ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ జైపూర్ వెళ్లారు
- అక్కడ వివాహానికి హాజరైన తరువాత ఢిల్లీ వెళ్లనున్నారు
- రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల పైన చర్చించనున్నారు
- ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతోనూ రేవంత్ భేటీ కానున్నారు.



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ జైపూర్ వెళ్లారు. అక్కడ వివాహానికి హాజరైన తరువాత ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రు లను కలవనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల పైన చర్చించనున్నారు. ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతోనూ రేవంత్ భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ పైన మరోసారి చర్చ మొదలైంది. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశం చర్చించనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ ఢిల్లీ టూర్ తరువాత రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులతో భేటీ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో కీలక అంశాల పైన నిర్ణయాలు జరిగే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో రేవంత్ అక్కడే కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్రం నుంచి

# సంపాదకీయం

## అడ్వకేట్ల గౌరవం కాపాడాలి!

2019%-%20లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ సర్టిఫికెట్లు ఐదు సంవత్సరాల కాలపరిమితికి జారీ చేశారు. అవి తయారు చేసి ఇచ్చేసరికి 2022 వచ్చేసింది. 2020, 2021లలో కరోనా వల్ల కోర్టులు జరగలేదు. అయినా 2025 జనవరి 1కి సర్టిఫికెట్ల కాల వ్యవధి ముగిసినందున మరల ఐదేళ్లకి రెన్యువల్, కొత్తగా ఐదు సంవత్సరాల ప్రాక్టీస్ ముగిసినవారు వెరిఫికేషన్ చేయించుకోవాలని బార్ కౌన్సిల్ సర్క్యులర్ ఇచ్చింది. దాని ప్రకారం డిసెంబర్ 21లోగా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పంపించుకోవాలి. 2019%-%2020లలో సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ అప్లికేషన్లు పెట్టమని అన్నప్పుడు, డిగ్రీ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయాలని, ఫేక్ సర్టిఫికెట్లు ఉన్నవారిని తొలగించాలన్నది ఉద్దేశ్యమని చెప్పారు. కొన్ని ఫేక్ సర్టిఫికెట్లు కనుగొన్నట్లు ప్రకటించారు. అయితే సకాలంలో అప్లికేషను పెట్టుకోలేని వారు, కొన్ని కారణాల వల్ల డిగ్రీ సర్టిఫికెట్లు దగ్గర లేని వారు సర్టిఫికెట్లు పొందలేకపోయారు. వారిలో చాలా మంది సక్రమంగా బిఎల్/ఎల్ఎల్బి చదివి డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారున్నారు. వీరంతా గౌరవప్రదంగా అడ్వకేట్ అనే స్టేటస్ ఉంచుకోవాలి అనుకున్నవారే. అలాగే కొంతమంది ఆడవాళ్ళు కుటుంబ బాధ్యతల వలన ఏక్టివ్ ప్రాక్టీస్ చేయలేకపోయినా, తమ అడ్వకేట్ హోదా ఉంచుకుని, తెలిసిన వారికి సలహాలు ఇస్తూ గౌరవం పొందుతున్నారు... ఇలాంటి వారు సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందలేకపోయారు. ఇప్పుడు మళ్లీ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యువల్ అప్లికేషన్లు పెట్టమని ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా చూపించడానికి 5 వకాల్తాలు, 5 మెమో ఆఫ్ అప్పియరెన్స్‌లు, డ్రాఫ్టింగ్ డీడ్స్‌కు సంబంధించిన ఆధారాలు పెట్టాలి. లేదా కోర్టు వెబ్‌సైట్ లేదా కాజు లిస్టులో న్యాయవాది పేరు ఉంటే వాటిని, లేదా తీర్పు/ఆర్డరు కాపీలలో న్యాయవాది పేరు ఉంటే వాటిని జతపరచాలి. ఈ ఆధారాలు జత చేయకపోతే బార్ కౌన్సిల్ లిస్టు నుంచి సదరు అడ్వకేట్ పేరును తొలగిస్తారు. వారు ప్రాక్టీస్ చేయడానికి, ఓటింగులో పాల్గొనడానికి అర్హత కోల్పోతారు. ఈ నిబంధనలు అడ్వకేట్లకు సమస్యగా మారుతున్నాయి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ప్రాక్టీస్ చేస్తున్న వారినే ఓటర్లుగా నమోదు చెయ్యాలని, బార్ కౌన్సిల్ సభ్యులుగా ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్లకే అవకాశం కల్పించాలి అనుకోవడం కొంత సబబే. కానీ ఎన్నికలకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్ ఎన్‌రోల్‌మెంట్‌కు ముడిపెట్టడం సరైనది కాదు. అడ్వకేట్ చట్టం, బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం న్యాయ డిగ్రీ పొంది, బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారందరూ అడ్వకేట్లుగా ప్రాక్టీస్ చేయడానికి అర్హులు. కానీ ఈ నిబంధనల వల్ల కొందరు అడ్వకేట్లకు సమస్య వస్తోంది. కొంతమంది అడ్వకేట్లు ఛాంబర్ ప్రాక్టీస్ చేస్తూ ఉంటారు. వారి సలహాలు, డ్రాఫ్టింగ్ కక్షిదారులకు, సహ న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరం. వారు రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేయకపోయినా అడ్వకేటుగా గౌరవం పొందుతుంటారు. మరికొంత మంది అడ్వకేట్లు తమ సీనియర్ల దగ్గర పనిచేస్తూ ఉంటారు. సాధారణంగా సీనియరు మాత్రమే కోర్టులో వకాల్తా వేస్తారు. జూనియర్ అడ్వకేట్ వకాల్తానామాపై సీనియర్‌తో పాటు సంతకం చెయ్యకపోయినా, సీనియర్ తరపున కేసు విచారణ చేసే విధానం అమలులో ఉంది. కొన్ని కారణాల వల్ల జూనియర్ అడ్వకేట్లతో వకాల్తా సంతకం చేయించరు. కోర్టుల్లో వకాల్తా వేసి కేసులు వాదించడమే కాదు, తాము న్యాయ డిగ్రీ పొందిన జ్ఞానంతో నలుగురికి అవసరమైన న్యాయ సలహాలు ఇవ్వడం కూడా అడ్వకేట్లకు గౌరవం. అందుకు అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్, గుర్తింపు ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పుడు ఈ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ నిబంధనల వల్ల వారందరూ అడ్వకేట్ గుర్తింపునకు దూరమవుతున్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, ఆడిటర్లు... తమ అసోసియేషన్లలో సభ్యులకు ఇటువంటి నిబంధనలు పెట్టలేదు. డాక్టర్లు వైద్యం చేయకపోయినా, ఇంజనీర్లు ఏ ప్రాజెక్టులలో పనిచేయక పోయినా, ఆడిటర్లు ఆడిట్లు చేయకపోయినా, వారందరినీ అసోసియేషన్లలో సభ్యులుగా ఉండనిస్తున్నారు. అటువంటప్పుడు అడ్వకేట్లకే ఈ ప్రాక్టీస్ నిబంధనలు ఎందుకు రూపొందించారో తెలియదు. ఇది ఎవరి ఆలోచన అయినా ఆమోదయోగ్యంగా లేదు. అడ్వకేట్లు, వారి సంఘాలు, బార్ అసోసియేషన్లు దీని గురించి సరైన ఆలోచన చేయాలి. బార్ కౌన్సిల్ ఎన్నికలలో ఓటర్లుగా పాల్గొనడానికి వేరే పద్ధతులలో ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టవచ్చు. అంతేకానీ బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటర్ల జాబితాకు, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా రిజిస్ట్రేషన్‌కు ముడి పెట్టడం సరికాదు. అడ్వకేట్ అనేది ఒక గౌరవం. ప్రాక్టీస్ చేసినా, చేయకపోయినా, అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్ కావడం న్యాయ డిగ్రీ పొందిన వారి హక్కు, గౌరవం. ఆ గౌరవాన్ని కాపాడండి.

# ఆ నలుగుర్రైనా మిగులుతారా!?

జగన్మోహన్‌రెడ్డి జమానాలో జరిగిన వ్యవహారాలు ఒక్కొక్కటీ బయటపడుతుంటే దిగ్భ్రాంతి కలుగుతోంది. ఎన్నికల్లో జగన్ అలవిగాని హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చడానికి ఎక్కడెక్కడి నిధులూ మళ్లించి, అభివృద్ధిని గాలికి వదిలేశారనే ఇంతదాకా చాలా మంది నమ్ముతూ వచ్చారు. అయితే ఐదేళ్లూ జరిగింది నిధుల మళ్లింపు కాదు, నిధుల దోపిడీ అని తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల్లో గెలవడం కోసం ఖజానా శక్తికి మించి, ప్రజల వాస్తవ అవసరాలకు మించి వాగ్దానాలు ఇచ్చేయడం రాజకీయాల్లో దశాబ్దాల కిందటే మొదలైంది. ఈ విషయంలో ప్రాంతీయ పార్టీలతో జాతీయ పార్టీలు కూడా పోటీపడుతున్నాయి. అలివిగాని హామీలు ఇచ్చినవారు, గెలిచాక వాటి అమలుకు తంటాలు పడుతుంటారు. ప్రభుత్వ పాలనకు ఇవి కొరకరాని కొయ్యలుగా మారిన వైనాన్ని జగన్ పాలనలో స్పష్టంగా చూశాం. నిజానికి వీటి ముసుగులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వనరుల దోపిడీ విపరీతంగా జరిగింది. సన్నబియ్యం ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పి, ముతకబియ్యమే ఇచ్చినా జనం ఆగ్రహించలేదు కానీ, ఆ ముతకబియ్యాన్ని కూడా పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసేసిన తీరు చూసి మాత్రం ముక్కున వేలేసుకుంటున్నారు. జగన్‌కి అత్యంత సన్నిహితుడి సారథ్యంలోనే కాకినాడ పోర్టు నుంచి ఈ తంతు జరిగిందని వెల్లడి కావడంతో రాష్ట్రం పరువు బంగాళాఖాతంలో కలిసిపోయింది. పోర్టులను లాగేసుకోవడం, తన వాళ్లకు అప్పగించేయడం, అడ్డంగా కరెంటు కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, బలవంతపు భూ ఆక్రమణలు, రాజధాని పేరుతో విశాఖలో సాగించిన దందాలు, మద్యం మోసం, ఇసుక మాఫియా.. ఇవన్నీ చూస్తుంటే%-% ఇట్లా కూడా పాలన చేయవచ్చా అనే ఆశ్చర్యం కలుగుతుంది. అబద్ధాన్ని దబాయించి నిజమని చెప్పే తీరు చూస్తుంటే, రాష్ట్ర భవిష్యత్తు పట్ల భయమేస్తుంది.ంధ్రప్రదేశ్‌లో ఏదో అద్భుతం జరుగుతుందనే ఆశతోనే అన్ని సామాజికవర్గాలూ కలిసి 2019లో జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాయి. ఆయన మాత్రం ఒక్కటే సామాజికవర్గాన్ని నెత్తిన పెట్టుకున్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ అదే సామాజికవర్గానికి చెందిన నలుగురి మీదే నమ్మకం పెట్టుకున్నారు. రాష్ట్రం నాలుగు దిక్కులా ఆ నలుగురికీ పగ్గాలిచ్చి దోపిడీకి ద్వారాలు తెరిచేశారు. విశాఖ కేంద్రంగా ఒకరూ, గోదావరి జిల్లాల మీదకు ఒకరూ, దక్షిణాంధ్రలో ఒకరూ, రాయలసీమలో మరొకరూ దోపిడీ ప్రతినిధులుగా వ్యవహరించారు. వారి అధికార దర్పానికీ, నోటికీ, చర్యలకూ అడ్డూ అదుపూ లేకుండాపోయింది. విచిత్రం ఏమిటంటే.. జగన్ ఇచ్చిన అపరిమిత అధికార పగ్గాలతో ఎడాపెడా చెలరేగిపోయిన ఈ నలుగురూ%-% రాష్ట్రంలో పాత కుంభకోణాల పుట్ట పగులుతూ ఉన్న ఈ సమయంలో మొహం చాటేస్తున్నారు. మీడియా ముందుకు కూడా పెద్దగా రావడం లేదు. పార్టీకీ, జగన్‌కీ రక్షాకవచంగా నిలబడడం లేదు. 'కాటికి పోయేప్పుడైనా నలుగురు ఉండాలి' అని తెలుగునాట ఒక సామెత ఉంది. కనీసం నలుగురినైనా నమ్మకంగా నిలుపుకోవాలని దాని ఉద్దేశ్యం. పాపం.. జగన్ పాపాల భారాన్ని మోయడానికి ఆ నలుగురూ కూడా మిగిలేట్టుగా కనిపించడం లేదు భారతదేశపు రాజకీయాల్లోనే జగన్ మాట, ప్రవర్తన, వ్యవహారశైలి, పాలన.. సామాజిక, రాజకీయ, మనస్తత్వ శాస్త్రాల్లో ఒక కేస్ స్టడీ అవుతుంది. తొలినాళ్లలో తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జపం చేసిన ఆయన, ఆ తర్వాత దానిని వదిలేశారు. తండ్రికి నమ్మకస్తులైన నేతలు ఎవరినీ జగన్ చేరదీయలేదు. అవసర కాలంలో అమ్మనీ, చెల్లినీ రాజకీయ పావులుగా ఉపయోగించుకుని, అవసరం తీరాక దూరం పెట్టేశారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను తొలుత 'అన్నా' అని సంబోధించి, ఆ తర్వాత వారితో జగన్ వ్యవహరించిన తీరు అందరూ గమనించారు. వైసీపీ అంటే జగన్ మాత్రమే అన్నట్టుగా అధికారంలో ఉన్నపుడు ప్రవర్తించిన ఆయన తీరు, ఇప్పుడూ మారలేదు. అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించిన ఇటువంటి నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలనే పాఠాన్ని రాష్ట్ర ప్రజలు నేర్చుకున్నారు. కేవలం కొల్లగొట్టుకోవడం అనే ఒకే ఒక్క కార్యాచరణతో ఐదేళ్లూ జగన్ పాలన సాగింది. ఇక జగన్‌ను తిట్టుకుంటూ కాలం గడపలేం. ధ్వంసమైన వ్యవస్థలకు మళ్లీ భరోసా ఇచ్చి నిలబెట్టాలి. విభజనతో బలహీనపడిన ఒక చిన్న రాష్ట్రం, తిరిగి కోలుకోవడానికి కావలసింది ఆర్థిక శక్తి. సహజ వనరులను సక్రమంగా వినియోగంలోకి తెచ్చుకుని, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిచ్చి సంపద సృష్టి జరగాలి. ఈ సవాలు సులువైనదేమీ కాదు. అయినా కూటమి పాలనలో రాష్ట్ర ప్రజల్లో ఒక ఆశ, నమ్మకం కలుగుతున్నాయి. చంద్రబాబు విజన్, కార్యదక్షత, అనుభవం, కసితో కూడుకున్న పట్టుదల.. ఇందుకు కారణం. కూటమి నాయకుల సమష్టి కృషి వల్ల మాత్రమే రాష్ట్రం నిలదొక్కుకుని నెగ్గుకు రాగలదు. జాతీయ రాజకీయాల్లో సంఖ్యాపరంగా శాసించే స్థానంలో ఉన్నా, రాష్ట్ర అభివృద్ధికి కావలసిన వనరులు సాధించుకోవడం మీదే చంద్రబాబు దృష్టి పెట్టారని అర్థమవుతోంది. సంయమనంతో, లౌక్యంతో చంద్రబాబు సాధించగలరు. కనీసం ప్రతిపక్ష నేతగా అయినా జగన్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. తాను సీఎంగా ఉంటే ఇంతకన్నా మెరుగ్గా ఏమి చేయగలనో ప్రజలకు వివరించి, వారి మనసులు జగన్ గెలుచుకోవాలి గానీ, చంద్రబాబు పాలనలో ప్రతిదీ తప్పేనంటూ తన సొంత మీడియాలో అచ్చేసి వదలడమే పనిగా పెట్టుకుంటే జనం మొదట నవ్వుకుంటారు. ఆ తర్వాత చిరాకుపడతారు. చివరికి ఆయన మాటల్నీ, ఆయననూ కూడా మరిచిపోతారు.

# నిజం నిగ్గుతేల్చటంలోనూ నీతి పాటించాల్సిందే!

సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు విషయంలో గౌతమ్ అదాని అవినీతికి పాల్పడ్డారంటూ అమెరికా నుంచి వెలువడ్డ ఆరోపణలు దేశాన్ని కుదిపేశాయి. వ్యాపారవేత్తగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గౌతమ్ అదాని మీదా, అతని అనుయాయుల మీదా అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ చేపట్టిన అవినీతి ఆరోపణల దర్యాప్తు నేపథ్యంలో మన దేశంలోని సంస్థలు కూడా దర్యాప్తు చేపట్టాల్సిన అగత్యం ఏర్పడింది. తమిళనాడు, ఒరిస్సా, జమ్మూకశ్మీర్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలే కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అదానీ గ్రీన్ %-% అజుర్ పవర్ గ్లోబల్ లిమిటెడ్ సంస్థలతో సోలార్ ఎనర్జీ విషయంలో సరఫరా ఒప్పందాలు చేసుకున్నాయని చెబుతున్నారు. అవినీతి ఆరోపణలు అమెరికాలోని హిండెన్‌బర్గ్ రిసెర్చి బయటపెట్టటంతో అదానీ సంస్థతో పాటు, భారతదేశ ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఇరుకున పడ్డాయి. ఈ విషయమై చర్చలూ వదంతులూ తారాస్థాయికి చేరుకున్నాయి. కానీ పరిష్కార మార్గాలను మాత్రం రాజకీయ నాయకులూ, ప్రభుత్వాలూ బయటపెట్టడం లేదు. ప్రజల వద్ద నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బును ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నాయా లేదా అన్నది ప్రజలకు ముఖ్యం. ప్రజల అవసరాల నిమిత్తం సోలార్ ఎనర్జీ కొనుగోలు చేసిన విధానంలో అవినీతి చొరబడిందన్న అంశం మరో దేశం దర్యాప్తులో బయటపడినప్పుడు ప్రజలకు తాము ఎన్నుకొన్న ప్రభుత్వాల మీద నమ్మకం పోతుంది. ఇలా ఎన్ని రకాలుగా వారి సొమ్ము వారికి కాకుండా పోతున్నదో అన్న భయంతో కూడిన అనుమానాలు పెరుగుతాయి. పార్లమెంట్ సమావేశాలు ఈ సమస్యకు పరిష్కారం చూపించాల్సింది పోయి, సమస్యలో ఒక భాగంగా మారిపోవటం దురదృష్టకరం. నిజానికి అధికారపక్షం చొరవ చూపి ఇంతటి సంచలనాత్మక విషయానికి సంబంధించిన నిజానిజాలను సభల్లో బయటపెట్టాల్సిన అవసరం ఉంది. ప్రతిపక్షాలు కూడా ఈ సమస్యకు ఒక పరిష్కార దిశగా చర్చలు కొనసాగించటానికి బదులు అధికార పక్షాన్ని ఇరుకునపెట్టాలని ప్రయత్నించటమూ దురదృష్టకరమే. సానుకూల ధోరణిలో అవగాహనతో కూడిన సంయమన దృక్పథంతో ఇరు పక్షాలూ వ్యవహరించినప్పుడే రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య మనుగడ సాధ్యపడుతుంది. ఏకపక్ష ధోరణిలో ఎవరు వ్యవహరించినా అంతిమంగా నష్టపోయేది రాజకీయ నాయకులూ, వ్యాపార సంస్థలూ కాదు %-% ప్రజలు! కొన్ని సంవత్సరాల క్రిందట రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మన దేశానికి చెందిన ఒక జర్నలిస్ట్ విదేశంలో సేకరించిన సమాచారం వల్ల బయటపడిన భోఫోర్స్ ఉదంతం దేశాన్ని కుదిపేసింది. ఆనాటి ప్రధానమంత్రి అవినీతికి పాల్పడ్డాడన్న ఆరోపణ సంచలనం కలిగించింది. ఇప్పటి అవినీతి సొమ్ముతో పోల్చుకుంటే అప్పటి సొమ్ము పరిగణనలోకి తీసుకోవాల్సినంత పెద్దదేమీ కాదు. కానీ ప్రజల డబ్బు ప్రజల డబ్బే, అవినీతి అవినీతే! జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఆనాటి ప్రభుత్వం ఒప్పుకోక తప్పలేదు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి అలాంటి ప్రక్రియ పార్లమెంటుకు అందుబాటులో ఉన్నప్పుడు మీనమేషాలు లెక్కపెట్టాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉండకూడదు. పార్లమెంటు సమావేశాలు ముగిసేలోపు ఈ విషయంలో స్పష్టత రావాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అడిగే హక్కు కూడా ఉంది. ప్రభుత్వానికి జవాబివ్వాల్సిన బాధ్యత ఉంది. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వ మార్గంలోకి నెట్టేయకూడదు! మార్కెట్ షేర్ల ధరలను మానిప్యులేట్ చేయటంతో పాటు, జరిగిన ఒప్పందాలను, ఫండ్స్‌ను లాభసాటిగా వ్యాపారంలో తిప్పిన తీరును అదాని సంస్థ బయటపెట్టటానికి ఇబ్బంది పడటంతో ఈ వ్యవహారం ఇంత జటిలంగా మారింది. నిఘా సంస్థలు కానీ ప్రభుత్వాలకు సంబంధించిన రెగ్యులేటరీ సంస్థలు కానీ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును ప్రభుత్వాలు పట్టించుకోకపోవటంతో ఇప్పుడు మీడియాతో పాటు ప్రతిపక్షాలు ప్రభుత్వం మీద %-% అదానీ సంస్థ మీద విమర్శ బాణాలు ఎక్కుపెట్టాయి. ఎక్కుపెట్టిన బాణం ఎవరికి తగులుతుందో అన్నది కాదు సమస్య, తప్పుచేసిన వారికి శిక్ష పడాల్సా లేదా అన్నదే సమస్య. నష్టపోతున్న ప్రజాధనాన్ని ప్రభుత్వాలు రాబట్టుకోలేవా అన్న ప్రశ్నకు జవాబు కోసమే ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించక తప్పదు. గౌతమ్ అదాని కేంద్రంలోని ప్రముఖులకు ఇష్టుడు అన్న అపవాదును తొలగించుకోక తప్పదు. రాష్ట్రాల ఒప్పందాలతో మాకు సంబంధం లేదు అన్నట్లు తప్పించుకొనే ధోరణి ఎంత మాత్రం సమంజసం కాదు. వారి ఏలుబడిలో ఉన్న రెండు మూడు రాష్ట్రాలు కూడా ఈ ఆరోపణలను ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ ఇప్పటి కూటమి ప్రభుత్వం ఈ ఆరోపణల వెనక నిజాలను తమ సంస్థల ద్వారా దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని చెబుతున్నది. ఒప్పందాల పత్రాలూ %-% నిర్ణయాలూ %-% ఫైళ్లతో పాటు అప్పటి అధికార వర్గంపై దృష్టి పెడితే నిజాలు ఇట్టే తెలుస్తాయి. ఒప్పందం రద్దు వల్ల నష్టపరిహారంగా మరింత సొమ్ము ఇవ్వాల్సి వస్తుందన్న వాదన సమంజసం కాదు. మొత్తం పెట్టుబడులూ ఒప్పందాలూ అవినీతిమయం అన్న ఆరోపణల నేపథ్యంలో న్యాయస్థానంలో నిజాలు నిరూపణ అయితే నేరస్థులతో ఆ అవినీతి సొమ్మును కక్కించవచ్చు. ప్రజలకు నష్టం కలగొచ్చు అన్న సాకుతో నైతిక ధర్మానికి తిలోదకాలు ఇవ్వటానికి ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం కూడా విమర్శలకు గురికావలసి వస్తుంది. రాజకీయాలు అవసరమే కానీ నైతికతను పణంగా పెట్టి రాజకీయం చేయటాన్ని ప్రజాస్వామ్యం హర్షించదు. అదానీ వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం పరిష్కరించక తప్పదు. గౌతమ్ అదాని కేంద్రంలోని ప్రముఖులకు ఇష్టుడు అన్న అపవాదును తొలగించుకోక తప్పదు. రాష్ట్రాల ఒప్పందాలతో మాకు సంబంధం లేదు అన్నట్లు తప్పించుకొనే ధోరణి ఎంతమాత్రం సమంజసం కాదు. వారి ఏలుబడిలో ఉన్న రెండు మూడు రాష్ట్రాలు కూడా ఈ ఆరోపణలను ఎదుర్కొంటున్నాయి.

# పాఠ్యాంశంగా మళ్లీ అమరావతి



మన దేశ రాజధాని ఢిల్లీ మహానగర చరిత్ర, అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌ల చరిత్రలను పాఠ్యగ్రంథాల ద్వారా నేటి తరానికి తెలియజేస్తున్నారు. అలాగే ఇతర రాష్ట్రాల రాజధానుల చరిత్రలకు ఏ మాత్రం తీసిపోని ఘనమైన చరిత్ర అమరావతిది. తెలుగు రాజులైన శాతవాహనుల రాజధాని ధాన్యకటకం. శాతవాహనులు రాజధానిని ఎంతగానో అభివృద్ధి చేశారు. దీనినే ధరణికోట అని పిలిచేవారు. కాలక్రమంలో అమరావతిగా స్థిరపడింది. శ్రీకృష్ణదేవరాయలు తమ విజయయాత్రలోను, క్రీ.పూ.5వ శతాబ్దిలో గౌతమబుద్ధుడు ఈ ప్రదేశాన్ని సందర్శించారు. అల్లంత దూరాన మబ్బుల్ని తాకుతున్న గాలిగోపురం. ఆ వెనుక సూర్యకిరణాల పలకరింపునకు మెరుస్తున్న బంగారుపూత అమరేశ్వరాలయం శిఖరం. ఎత్తయిన ఆ శిఖరానికి చుట్టూతా ఎన్నో ఆలయాలు. ఎన్నెన్నో శిఖరాలు. తూర్పున వైకుంఠపురం కొండ, దక్షిణాన పాడుబడ్డ బౌద్ధస్థూపాలు, పడమట శాతవాహనుల రాజధాని ధాన్యకటకం, ఉత్తరాన ఆ స్థూపాల్ని, ఆ ఊరిని వడ్డాణంలా చుట్టి గలగల పారుతున్న కృష్ణానది. అద్దది అమరావతి. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం రాజధానిగా అమరావతిని ఎంపికచేసి, ఎంతో అద్వితీయమైన చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చరిత్రను నేటి తరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో పదవ తరగతి తెలుగు వాచకంలో 'అమరావతి' శీర్షికతో పాఠాన్ని ఎంపికజేసి బోధింపజేశారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యల్లో భాగంగా రాజధాని అమరావతితో ఆడుకుంది. దీంతో పాటు పదవ తరగతి పాఠ్యాంశంగా ఉన్న అమరావతిని కూడా తొలగించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరింది. అవిభాజ్య రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచశ్రేణి మహానగరంగా తీర్చిదిద్దిన విశేష అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి అభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రులు గర్వపడే విధంగా 'అమరావతి' పాఠ్యాంశాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి.

# నాడు నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు కంటోన్మెంట్ ప్రజలను మోసాగిస్తూనే ఉన్నాయి: బోర్డు నామినేటేడ్ సభ్యుడు జె. రామకృష్ణ..

**– రెండు వార్డులో పర్యటించిన నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ..**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 11: నాడు పార్టీ, నేడు కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ ప్రజలను మోసాగిస్తూనే ఉన్నాయని కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యవుల రామకృష్ణ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ 2 వార్డు ఇందిరమ్మ నగర్ లో పర్యటించిన ఆయన సీసీ రోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ కు అవసరం ఉన్నన్ని నీళ్లు సరఫరా చేయకపోవడం వల్ల ప్రజలకు పూర్తి స్థాయిలో నీళ్లు ఇవ్వలేక పోతున్నామని అన్నారు. కంటోన్మెంట్ లో ఏ ప్రాంతానికి వెళ్ళినా ప్రజలు తాగునీరుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలుదీస్తున్నారని, అరకొరగా వచ్చే నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఒక పక్క కంటోన్మెంట్ లో సరిపడ నీళ్లురావడంలేదని ప్రజలు నిత్యం గోడును వెళ్ళబోసుకుం టుంటే, మరోపక్క కాంగ్రెస్ ఇన్చార్జి మంత్రి, కాంగ్రెస్ నాయకులు సరిపడ నీళ్లు అందిస్తున్నామని ఏ సమస్యలేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హైదారా బాద్ లో కాంగ్రెస్ గెలిచిన ఏకైక ఎమ్మెల్యే స్థానమైన కంటోన్మెంట్ లోనే సమస్యలు తీర్చడంలేదంటే ఇంకా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏవిధంగా ఉందనేది అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. బిజెపి నాయకులు పోరాటానికి తలొగ్గి నాటి %దీ=ూ% ప్రభుత్వం ఉచిత నీటిని అందిస్తుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఇకనైనా ఫ్యాషన్ షోలు చేయడం మానుకొని కంటోన్మెంట్ ప్రజలకు సరిపడ నీళ్లు అందిచ్చేల రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. లేని పక్షంలో కంటోన్మెంట్ ప్రజల తరపున పోరాటం చేసి ప్రజలకు సరిపడ నీళ్లు అందించే బాధ్యత బిజెపి తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ 2 బిజెపి అధ్యక్షులు మాదరపు అశోక్, నాయకులు జయ యాదవ్, మమతా, రేఖ, ప్రశాంత్, శ్యామ్, స్థానికులు లక్ష్మణ్ పాండు, రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ ని కలిసిన బేడ బుడిగ జంగం నాయకులు



నల్గొండ జిల్లా: తెలంగాణ లో ఎస్సీ కులాల వర్గీకరణ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ ను ఏర్పాటు చేసింది. బుధవారం నాడు ఏక సభ్య కమిషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా లో బహిరంగ విచారణ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా బేడ బుడిగ జంగం నాయకులు కలిసి తమ సమస్యల పై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు మాట్లాడుతూ 78 ఏండ్ల స్వాతంత్ర్య కాలంలో బేడ బుడిగ జంగం కులస్తులమైన మేము విద్యా, వైద్య పరంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనకబడి పోయాము. గతం లో ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడు బేడ బుడిగ జంగం కులమును మాదిగ లతో కలిపి 7%రిజర్వేషన్ కల్పించారు. కానీ 7%రిజర్వేషన్ ను మాదిగ సోదరులే ఉపయోగించుకున్నారు. సంచార,యాచాక కులాలైన మమ్మల్ని మున్ముందు చేపట్టే వర్గీకరణ లో మాల మాదిగ లతో కాకుండా సపరేట్ గా %ూజ –ూ% లో చేర్చి 7% రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ చైర్మన్ ను కోరారు. మా లాంటి సంచార కులాలు విద్యా,వైద్య, ఆర్థికంగా,రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నా ఎస్సీ వర్గీకరణ తోనే సాధ్యమని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో బేడ బుడిగ జంగం నాయకులు కడమంచి వెంకటయ్య, కళ్లెం శ్రీనివాస్, శిరిశాల రామాంజనేయులు, వానరాశి నారాయణ, వానరాశి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ కుటుంబానికి అండగా యూత్ సభ్యులు



గంగారం తెలంగాణ సేన మండలంలోని పుట్టలభూపతి లో ఈసం ప్రశాంత్ వారి కుమారుడు రిషీ (చోటు ) అనారోగ్యం మరణించాడు వారి దశదిన కర్మలకు అల్లూరి సీతారామరాజు యూత్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అర కింట బియ్యం %ూ%2000 అందించారు యూత్ సభ్యులు మాట్లాడుతూ... చోటు అనారోగ్యంతో అఖల మరణం పొందడం చాలా దురదృష్టకరం వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ... వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు

# బిఆర్ఎస్ పాలనలో బందీ అయిన తెలంగాణ తల్లి



గంగారం తెలంగాణ సేన గత కేసీఆర్ కుట్రల పాలనలో తెలంగాణ తల్లి దొరల గడిలో తల్ల డిల్లిందని కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత తెలంగాణ తల్లికి కొత్త రూపం తీసుకొచ్చమని గంగారం మాజీ మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్( ఎంపీపీ ) సువర్ణపాక సరోజన జగ్గారావు పేర్కొన్నారు. బహుజనులకు ప్రతిరూపంగా విగ్రహం తీసుకొచ్చమని, దీనిపై కొందరు రాద్ధాంతం చేయడం మానుకోవాలన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభలోకి రాకుండా తమ తప్పులు ఎక్కడ బయటపడుతాయని నిరసన పేరుతో తప్పించుకున్నారని విమర్శించారు. సభలోకి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం పై మాట్లాడితే వారికి గౌరవం ఉండేదని, వారి పరువు వారే తీసుకుంటున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పిన వారిలో మార్పు రాకపోవడం వారి అహంకారికి పరాకాష్ట అని మాజీ ఎంపీపీ పేర్కొన్నారులి.

# సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట..



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 11: సికింద్రాబాద్ కుమ్మరి గూడ లోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బుధవారం అమ్మవారి విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు హాజరై ప్రత్యేక పూజలు హోమాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదమంత్రాలతో,శాంతి హోమాలతో శాస్త్రోక్తంగా అమ్మవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.మంత్రి కొండా సురేఖ ఆలయం వద్ద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అమ్మవారి దేవాలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో పునర్ నిర్మించడంతోపాటు విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చూసుకుంటూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందని అన్నారు. దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొంతమంది రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు.

# సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్**



నల్గొండ జిల్లా శాలిగౌరారం : 78 ఏళ్ల వయసులో సినీ నటుడు మోహన్ బాబు తన విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి జర్నలిస్టులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ బుధవారం ఓ ప్రకటనలో ఖండించారు. బౌన్సర్లతో రౌడీయిజం చేయడం దుర్మార్గమైన చర్యని వెంటనే మోహన్ బాబును అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మోహన్ బాబు పై అత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సమాజంలో ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సి. సంతోష్ యాదవ్, లక్ష్మీప్రియ ఆధ్వర్యంలో....

**– ముత్యాలమ్మ ఆలయం వద్ద మహిళలకు పసుపు బొట్టు, చీరలు పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ**



కంటోన్మెంట్ ,తెలంగాణ సేన న్యూస్ 11: కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారు, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు, కాంగ్రెస్ నాయకుడు సంతోష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం మాజీ చైర్మన్ చిర్రబోయిన సంతోష్ యాదవ్ సతీమణి లక్ష్మీ ప్రియ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, మహిళలకు పసుపు బొట్టు సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా మహిళలకు పసుపు బొట్టు, చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ సభ్యులను సన్మానించిన బైరం రమేష్



సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో బుదవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరం రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నుకోబడ్డ ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బైరం రమేష్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేసే విధంగా కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీ లో స్థానం కల్పించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాలను ప్రతి గడపకు చేరేలా గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని, నిరుపేద కుటుంబాలకు బాసడగా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కృషి చేయాలని అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దావుగారి కిషన్, దామనమైన మల్లేశం, రామారావు, దార మల్లేషము, బైరం కరుణాకర్, బైరం రాజు, అంగన్వాడీ టీచర్, మరియు,యూత్ కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొప్పు రాజు రవి, మండల కార్యదర్శి దాసరి రాజు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల సాధనకై ఉద్యమాలు ఉధృతం చేస్తాం సిపిఎం పార్టీ దావుద్




ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 11. ఏటూరునాగారం లోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండారి నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నూతనంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన ఎండి దావూద్ మాట్లాడుతూ ఈనెల 6, ఏడు తేదీలలో జరిగిన జిల్లా రెండవ మహాసభలను జయప్రదానికి ఆర్థికంగా. హార్ధికంగా సహకరించిన ఉద్యోగులకు. రైతులకు. కార్మికులకు. వ్యవసాయ కూలీలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జయప్రదానికి కృషిచేసిన ప్రింట్ మీడియా. ఎలక్ట్రానిక్ మీడియా. యూట్యూబ్ ఛానల్స్ మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగ. కార్మికుల. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని ఇప్పటివరకు ఏదైతే ఉద్యమాలు నిర్వహించారో అంతకు రెట్టింపు ఉత్సాహంతో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి పది సంవత్సరాలు మన రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లారని బడ్జెట్లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా చేసి ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమైయ్యాడని గత ప్రభుత్వ పాలకూల కు భిన్నంగా పరిపాలించాల్సిన ప్రస్తుత ప్రభుత్వం అంతకుమించిన బొంతలాగా అయ్యిందని దుయ్యబట్టారు గత ప్రభుత్వ పాలన లాగా కాకుండా ఏదైతే ప్రజాపాలన అంటున్నారు అది చేసి నిరూపించుకోవాలిగాని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొని అబ్బం గడుపుకోవద్దని హితవు పలికారు. ఏదైతే ఆరు గ్యారెంటీ లు అన్నారో అవి అమలు చేయాలని. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. సన్నధాన్యం పేరుతో ముతక ధాన్యానికి బోనస్ ఇవ్వడం లేదని రైతుల పండించిన ప్రతి గింజలకు ప్రకటించాలని. రుణమాఫీ రెండు లక్షలకు అనేకసార్లు డెడ్లైన్లు పెట్టారు కానీ ఇంతవరకు అమలు పరచలేదని. ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా మిర్చి .వరి పండిస్తుంటారని మిర్చి ధర లేనప్పుడు దాచి పెట్టుకోవడానికి గుంటూరు, వరంగల్, ఖమ్మం లాంటి సుదూర ప్రాంతాలకు తీసుకు వెళ్లాల్సి వస్తుందని సీతా గిడ్డంగులు ఏర్పాటుచేసి మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి చిటమట రమేష్, మండల కమిటీ సభ్యులు ఎండి. యాకూబ్, బోట కృష్ణ, జాగటి రవితేజ, బాలాజీ, రమేష్ లు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది: మాజీ మంత్రి ఎమ్మెల్యే ,తలసాని శ్రీనివాస్ యాదవ్



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 11: ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని మాజీమంత్రి, సనత్ నగర్ %మీూూ% తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లోని కుమ్మరిగూడ లో గల శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ పూజలలో పాల్గొన్నారు. ముందుగా పండితులు %మీూూ% తలసాని శ్రీనివాస్ యాదవ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన అనంతరం నిర్వహకులు శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా %మీూూ% తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉండే సికింద్రాబాద్ ప్రాంతంలో ని అమ్మవారి ఆలయంలో విగ్రహం ధ్వంసం ఘటన దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన సమయంలో 5, 6 రోజుల పాటు ఈ ప్రాంతం మొత్తం భయానకర పరిస్థితులు ఉండేనని అన్నారు. ఒకరి మనోభావాలు వారికి ఉంటాయని..వాటిని దెబ్బతీసే అధికారం ఎవరికి లేదన్నారు. ఎంతో భక్తితో కొలుచుకునే అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటనతో బస్తీవాసులు కూడా తీవ్ర ఆగ్రహానికి గురైన విషయాన్ని గుర్తు చేశారు. భక్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని నూతన విగ్రహ ప్రతిష్ఠ కోసం తాను చర్యలు చేపట్టగా, అదే సమయంలో ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కోసం ముందుకొచ్చిందని వివరించారు. ప్రజల సంతోషమే తమకు ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇక ముందు ఇలాంటి ఘటనలు సమాజానికి మంచిది కాదని, పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ %దీ=ూ% అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, మహేష్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నాయిని సందీప్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత పంపిణీ




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డులో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్ కుమార్ ఆధ్వర్యంలో భగవద్గీత జయంతి సందర్భంగా ఉచితంగా భగవద్గీతలను కొందరు వార్డ్ ప్రజలకు అందజేయడం జరిగింది. ప్రపంచానికి జ్ఞాన మార్గాన్ని అందించిన దివ్యోపదేశం అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగులను నింపిన మహత్తర సందేశం కర్మ సిద్ధాంతాన్ని ప్రబోధించి మనలను కార్యోన్ముఖులను చేసే విశ్వ విరాట్ స్వరూపం గీత అంటే కేవలం భక్తి, వేదాంతమే కాదు మనిషిని నడిపించే ప్రాణశక్తి%ొ% మనిషిని మనీషిగా మార్చే జ్ఞాన దీప్తిగీత ఒక వ్యక్తిత్వ వికాస గ్రంథం జడత్వాన్ని తొలగించి మనలో చైతన్యాన్ని నింపే కేంద్రం...ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు చెప్యాల వెంకట్ రెడ్డి, మదుగురి నరసింహ ముదిరాజ్, సోషల్ మీడియా గజ్వేల్ పట్టణ కో – కన్వీనర్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్ ..

హైదరాబాద్ : తమకు అసెంబ్లీలో మాట్లాడేందుకు స్పీకర్ తగిన అవకాశాలు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఓడిపోయినా ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు మర్రి చెన్నారెడ్డి మానవవనరులు కేంద్రానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను స్పీకర్ కావడానికి బీఆర్ఎస్ కూడా మద్దతు ఇచ్చిందన్నారు. సీనియర్ సభ్యుడిగా ఉన్న కేటీఆర్ స్పీకర్‌పై ఈ రకమైన వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోతోందని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసన సభలో ప్రతిపక్షానికి ఎన్ని అవకాశాలు ఇచ్చినా సద్వినియోగం చేసుకోవడం లేదని కౌంటర్ ఇచ్చారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో మహా అన్నదానం



నర్సంపేట తెలంగాణ సేన పట్టణం యందు ఈరోజు 11 డిసెంబర్ 2024 బుధవారం రోజున శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సహకా సురేష్ కమిటీ నేతృత్వంలో ఈరోజు అన్నదాతలుగా సహారా మరియు సహకార గ్రూప్ హైదరాబాద్, నెల్లూరు రమేష్ సౌజన్య తేజస్ అశ్వత్ లు పాల్గొనగా నూత వస్త్రాలు ధరించి స్వామివారికి అభిషేకాలు చేయగా శిరస్సుపై నైవేద్యం స్వీకరించి శరణు ఘోషతో మాలదొర స్వాములకు భక్తులకు అన్నదాన మహా ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచా రావు బీరం రవీందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు అలైకుమస్త దేశము శ్రీధర్ మరియు రాజు కాట రఘు మాలదర స్వాములు దాతల కుటుంబ సభ్యులు పలు గ్రామాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ ఏటూరునాగారం : డిసెంబర్ 11. ఏటూరునాగారం మండల కేంద్రము లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మండపం లో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రోజు గీతా జయంతి సందర్భంగా రామాలయంలోని కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావుశర్మ, ఎల్లాప్రగడ మణికంఠ శర్మ ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువు చేపట్టారు. వేలాది మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కళ్యాణ వేడుకలకు ఫంక్షన్ హాల్ గోడ నిర్మాణానికి విరాళాలను అందించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి.

**క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజం.**

**రాష్ట్ర పంచాయితి రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.**



ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్ క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఓటమి చెందిన క్రీడాకారులు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారుల తో కలసి కబ్బడి ఆడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి సంక్రాంతికి ముందు ఇలాంటి క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి బోధపడతాయని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు నడక, పరుగు వ్యాయామం చేయాలని, ఎండకు ఎండి వానకు తడిసిన వారే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ఇలాంటి క్రీడల్లో పాల్గొనకుండా పెంపకం కోళ్ల లాగా పెరగవద్దని, తరగతి గదుల్లో విద్యను అభ్యసించిన తరహాలోనే క్రీడలలో పాల్గొనాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి జిల్లా స్థాయి లో రాణించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారితో పాటు జిల్లా క్రీడల శాఖ అధికారి తుల రవి, ఎంపి డి ఓ రామక్రిష్ణ, సంబంధిత అధికారులు విద్యార్థి విద్యార్థులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల బాధితులపై కేసులు ఎత్తివేసి భేషరతుగా విడుదల చేయాలి

**– లగచర్ల సంఘీభావ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**




హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: లగచర్ల బాధితుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు జర్నలిస్టులు విద్యార్థి సంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు బాధితులు మాట్లాడుతూ వెంటనే లగచర్లలో అమాయక ప్రజలపై నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల పోరాట అనంతరం అక్కడ ఫార్మా కంపెనీలు నెలకొల్పబోమన్న ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సర్కారు మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ నెలకొల్పుతామని అనడం, మళ్ళీ భూమి సేకరణకు నోటిఫికేషన్ జారీ చేయడం ముమ్మాటికీ మ ప్రజలను మోసం చేయడమే అవుతుందని,ఈ చర్యలు మానుకోవాలని ముక్తకంఠంతో ఖండించారు.తెలంగాణ రాష్ట్రంలో నేవీ రాడార్, ఇథనాల్ కంపెనీల పేరుతోనే ఫార్మా కంపెనీల పేరుతో ప్రజలను వారి భూములనుండి నుండి గెంటివేస్తూ నిర్వాసితులు చేయాలనే కుట్ర జరుగుతోందని,వెంటనే ప్రజల పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలి అన్నారు.దుద్యాల మండలంలోని ఆయా గ్రామాలలో పోలీసుల అణచివేత ఆపాలని,తక్షణమే రైతుల మీద కేసులు ఎత్తివేయాలని,ఈ అసెంబ్లీ సమావేశాలలో లగచర్ల పోరాట సంఘీభావ కమిటీ బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరండం ద్వారా రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలు నివేదిస్తామని, రాష్ట్ర స్థాయిలో సంఘీభావ వేదిక ఏర్పాటు, ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రామిక మార్గం ఎడిటర్ మోహన్ బైరాగి, %స్త్ర%6 ఎం డి కే వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మాజీ నాయకులు బక్క జడ్సన్,%×ఖీఖ% రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్, న్యూ డెమోక్రసీ జాన్సీ, పి ఓ డబ్ల్యూ సరళ, సజయ,పి డి ఎస్ ఎఫ్ ఆవుల నాగరాజు, సిపిఐ మాస్ లైన్ ఎస్ ఎఎల్ పద్మ, ఆనంద్, కె రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నర్రి రుద్వేత్ (యశస్విత్) గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్, సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, చౌటుప్పల్ కోర్ట్, బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి – పుష్పలత దంపతుల ముద్దుల తనయుడు నర్రి రుద్వేత్ (యశస్విత్) గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని, చదువులో ఉన్నత, స్థాయిలో ఉండాలని, కోరుకుంటూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## తిగుళ్ళ శ్రీనివాస్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




విద్యార్థి ఉద్యమ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా %ాఖీ×% జిల్లా కమిటీ సభ్యులు తీగుళ్ల శ్రీనివాస్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు, నూరేళు ఆనందంగా జీవించాలని, నిత్యం, ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజాసేవకే నిమగ్నమై, మహనీయుల ఆశయ సాధనలో ముందుండాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు....

## తాకట్టుపెట్టిన బంగారం చీప్‌గా వస్తోందని వేలంలో కొన్నాడు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఓ ప్రైవేట్ బ్యాంకులో భారీ మోసం బయటపడింది. గత కొన్ని రోజులుగా బ్యాంకులను కేంద్రంగా చేసుకొని నకిలీ బంగారం తాకట్టు పెట్టి లక్షల రూపాయలు కాజేసిన కేటుగాళ్ల బాగోతం ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే మణుగూరులో కూడా నకిలీ బంగారం తాకట్టు పెట్టి లక్ష రూపాయలు కాజేశారు కొందరు కేటుగాళ్లు . మణుగూరులోని ఫిన్‌కేర్ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు ఇటీవల బంగారు ఆభరణాలను వేలంపాటకు పెట్టింది. ఈ క్రమంలోనే వేములవాడకు చెందిన శివకుమార్ అనే వ్యక్తి ఆన్లైన్ వేలంపాటలో ఆ ఆభరణాలను రూ.12 లక్షల 80 వేలకు దక్కించుకున్నాడు. అందుకు సంబంధించి డబ్బులు కూడా చెల్లించి ఆభరణాలను తీసుకెళ్లిన శివకుమార్ వాటిని కట్ చేయగా అసలు విషయం బయటపడింది. పైన బంగారం పూతతో లోపల వెండితో చేసిన ఆభరణాలుగా గుర్తించిన శివకుమార్ వెంటనే ఆ వాటిని తీసుకొని మణుగూరులోని బ్యాంకు సిబ్బందిని కలిశాడు, ఇదేంటని నిలదీశాడు. ఆభరణాలను చూపించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. వాటితో మాకు ఎటువంటి సంబంధం లేదని అది ముందే చూసుకోవాలంటూ బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

## 15% ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి



భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ : ఆయా రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా 15% ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం తమరి కమిషన్ కు విజ్ఞప్తి చేస్తుంది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో గల ఎస్సీ జనాభాలో 70% ఉన్న మాదిగ జనాభా కు 10% రిజర్వేషన్లను కేటాయించాలి 30% లోపు ఉన్న మాలలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించాలి.ఒక్క శాతం లోపు ఉన్న ఎస్సీ ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మాదిగ జాగృతి సంఘం తమరికి సూచిస్తున్నది.మాదిగ జాగృతి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా తరఫున జస్టిస్ శ్రీ షమీం అక్తర్, చైర్మన్ ,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ గారికి వర్గీకరణకు అనుకూలంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మందుల అంజయ్య మహారాజ్ , జిల్లా సభ్యులు గద్దం జలంధర్ మహారాజ్ మరియు నకిరేకంటి సందీప్ మహారాజ్ పాల్గొనడం జరిగింది.

# మోహన్ బాబు రౌడీయిజం

ఎవరికెన్ని అభిప్రాయాలున్నా సరే.. ప్రజలకు సేవ చేసే ఓ బలమైన వేదిక.. జర్నలిజం. ప్రజలకు వందకు వంద శాతం మంచి చేసే ఓ ఫ్లాట్‌ఫామ్.. జర్నలిజం. ఎవరో ఒకరిద్దరి చర్యలను చూసి 'జర్నలిజం అంతా ఇంతే' అంటూ చాలా తక్కువ చేసి మాట్లాడుతుంటారు కొందరు. కాని, రాసిపెట్టుకోండి.. ఇప్పటికీ, ఎప్పటికీ సమాజాన్ని ఓ సరైన దారిలో పెట్టేది కచ్చితంగా జర్నలిజమే. ఆ వృత్తిపై ప్రేమతో, ప్రజలకు సమాజానికి మంచి చేయాలనే కసితో పనిచేస్తూ.. ప్రాణాలు కోల్పోతున్న జర్నలిస్టులు ఎందరో. మీకు తెలుసా.. ప్రపంచంలోనే ప్రమాదకరమైన వృత్తులలో జర్నలిజం కూడా ఒకటి అని ఐక్యరాజ్యసమితి ఓ డెఫినేషన్ ఇచ్చింది. అది నిజం కూడా. న్యాయవాది కావాలంటే లా చదవాలి. డాక్టర్ కావాలంటే మెడిసిన్ చదవాలి. ఉపాధ్యాయుడు కావాలంటే టీచర్ ట్రైనింగ్ తీసుకోవాలి. ఒక్క జర్నలిస్టుకు మాత్రం అన్యాయాన్ని సహించలేని ఫైర్ ఉంటే చాలు. అదే.. జర్నలిస్టులపై దాడులకు కారణం అవుతోంది. ప్రభుత్వానికి కావొచ్చు, మోహన్‌బాబు లాంటి షార్ట్‌టెంపర్ వ్యక్తులకు కావొచ్చు.. జర్నలిస్ట్ ఒక సాఫ్ట్ టార్గెట్ ఇప్పుడు. సరిగ్గా మానవ హక్కుల దినోత్సవం అయిన డిసెంబర్ 10వ తేదీనే.. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ మోహన్‌బాబు అనే వ్యక్తి ఏకంగా మీడియాపై దాడి చేశాడు. ఏం.. జర్నలిస్ట్ అంటే అంత తేలికా? డాక్టర్‌పై చెయ్యేస్తే ఓ చట్టం, జూడాలపై దాడి చేస్తే రక్షణగా చట్టం, ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే దానికో చట్టం.. మరి జర్నలిజం అంటే ఫోర్త్ ఎస్టేట్ కదా..! ఏ చట్టాలు లేవా? జర్నలిస్టులకు రక్షణగా ఒక్క చట్టం కూడా చేయలేరా? 'ఒక్క సిరా చుక్క లక్షల మెదళ్ల కదలిక' అన్నారు ప్రజాకవి కాళోజీ నారాయణరావు. అలాంటి రంగాన్ని కాపాడే బాధ్యత ఈ సమాజానికి, ఈ ప్రభుత్వాలకు లేవా? అసలు జర్నలిజానికి ఉన్న పవర్ ఏంటి? ఆ రంగంలో సమిధలవుతున్న నిఖార్సైన జర్నలిస్టులెంత మంది? ఈ అంశంపై డిటైల్డ్ అనాలసిస్ చూద్దాం ఇవాళ్టి టీవీ9 ఎక్స్‌క్లూజివ్‌లో. మనిషి తన మనుగడ కోసం ఎన్నో ప్రయాణాలు చేశాడు. ఓ సమాజాన్ని ఏర్పరుచుకున్నాడు. దానికంటూ ఓ వ్యవస్థ ఉంటే తప్ప ఆ మనుగడ సాధ్యం కాదనుకున్నాడు. అలాంటప్పుడు వచ్చిందే 'ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలు' అనే కాన్సెప్ట్. అందుకోసం లెజిస్లేచర్–శాసనాలను రాసుకున్నారు. దాన్ని అమలు చేయడానికి ఎగ్జిక్యూటివ్–పరిపాలన శాఖను ఎంచుకున్నారు. వీటి మధ్య ఘర్షణను తీర్చడానికి జ్యుడీషియరీ–న్యాయశాస్త్రాన్ని తీసుకొచ్చుకున్నారు. కాని, ఆ బ్యాలెన్స్ సరిపోలేదు. మనిషి మనుగడకు, సమాజ క్షేమానికి మరొకటి కావాల్సి వచ్చింది. ఆ నాలుగో పాదాన్ని ఫిల్ చేసిందే జర్నలిజం. ఏం చేస్తాడు ఈ జర్నలిస్ట్..? ప్రజలకు, ప్రభుత్వాలనికి అసలుసిసలైన వారధి ఆ జర్నలిస్టే. అందుకే, విద్యారంగం, పారిశ్రామిరంగం, ప్రభుత్వరంగం.. ఇలా ఎన్ని రంగాలు ఉన్నా ఒక్క జర్నలిజం మాత్రమే ఫోర్త్ ఎస్టేట్‌గా నిలబడింది. ఎందుకని? ప్రభుత్వం చేసే తప్పొప్పులను ప్రజలకు చేర్చడం, సమాజానికి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని, వారి డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కేవలం ఒక్క జర్నలిజంతోనే సాధ్యం కాబట్టి. అందుకే.. ప్రజాస్వామ్యానికి ఉన్న నాలుగు స్తంభాల్లో ఒకటిగా నిలిచింది జర్నలిజం. ఇందాక చెప్పుకున్నాం.. ఒకరిద్దరు చేసే చిల్లర వ్యవహారాలను ముడిపెట్టి జర్నలిజాన్ని బ్లేమ్ చేయడం సరికాదని. ఇదే జర్నలిజంలో నీతి, నిజాయితీతో పనిచేసి, ప్రజల తరపున పోరాడిన వారికి దక్కిందేంటో తెలుసా.. మరణం. ప్రజల కోసం ప్రాణాలు అడ్డుపెట్టిన ఒక్క ఎమ్మెల్యే, మంత్రిని చూసుండరు. కాని, అదే ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయక కన్నుమూసిన వారు ఎందరో తెలుసా. 1600 మంది. యునెస్కో ఇచ్చిన రిపోర్ట్ ఇది. 2021 నవంబర్‌లో.. బిహార్‌లోని మధుబని జిల్లాలో సగం కాలిన మృతదేహం కనిపించింది. అతనెవరో తెలుసా. జర్నలిస్ట్ బుద్ధినాథ్ ఝా. వయసు కేవలం 22 ఏళ్లు. కిడ్నాప్ చేసి, మూడు రోజుల పాటు హింసించి, కాల్చేశారు. కొన్ని హాస్పిటల్స్, కొందరు డాక్టర్లు చేస్తున్న అరాచకాలను బయటపెడుతున్నందుకు అన్యాయంగా చంపేశారు. ఎప్పటిదాకో ఎందుకు.. ఈ ఏడాదిలో, ఈ అక్టోబర్‌లోనే ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు జర్నలిస్టులను దారుణంగా చంపేశారు. అది కూడా కేవలం వారం రోజుల వ్యవధిలోనే. పత్రికా స్వేచ్ఛపైనా, మీడియా సంస్థలపై దాడులపైనా జర్నలిస్టులు ఆందోళన చేస్తున్న సమయంలోనే రెండో హత్య జరిగింది. అక్టోబర్ 27న యూపీలోని హమీర్‌పూర్ జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులను అక్కడి పంచాయతీ చైర్మన్, ఆయన అనుచరగణం తుపాకీతో బెదిరించి బట్టలు విప్పించి మరీ కొట్టారు. మూత్రం తాగాలంటూ ఒత్తిడి తెచ్చారు. ఈ ఘటనను మరిచిపోకముందే.. అక్టోబర్ 30 అర్ధరాత్రి.. ఫతేపూర్ జిల్లాలో ఒక జర్నలిస్ట్‌ను చంపేశారు. ఇలా చెబుతూ వెళ్లాలే గానీ.. అన్యాయంగా ప్రాణాలు పోగొట్టుకున్న జర్నలిస్టులు ఎందరో. ఇక కొట్టి, చిత్రహింసలు పెట్టి, కేసులలో ఇరికిస్తున్న సంఘటనలు కోకొల్లలు. యునెస్కో డేటా ప్రకారం.. 2019 నుంచి 2022 జూన్ వరకు 70 దేశాల్లో 89 దాడులు జరిగాయి. ఇక 2023 నుంచి ప్రపంచవ్యాప్తంగా 74 మంది జర్నలిస్టులపై దాడులు, బాంబు దాడులు జరిగాయి. ఈ ఏడాది ఒక్క అక్టోబర్‌లోనే 36 మంది జర్నలిస్టులు చనిపోయారు. ముఖ్యంగా ఎన్నికల సమయం అయితే చాలు.. ఎంతోమంది జర్నలిస్టులను ఏకంగా కిడ్నాప్ చేస్తున్నారు. ఏం.. ఎవరెవరికో అన్యాయం జరుగుతుంటే జర్నలిస్టులు పోరాడుతున్నారు కదా.. మరి జర్నలిస్టులపై ఇన్ని దాడులు, హత్యలు జరుగుతుంటే వారికి వారు న్యాయం చేసుకోలేకపోతున్నారా? న్యాయం జరగడం లేదనే కదా ఇక్కడ బాధంతా..! కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ అనే సంస్థ ఓ రిపోర్ట్ విడుదల చేసింది. గత పదేళ్లలో 263 జర్నలిస్టులను అన్యాయంగా చంపేస్తే.. వాటి కోసం న్యాయపోరాటం చేస్తే.. 80 శాతం కేసులలో కించిత్ న్యాయం కూడా జరగలేదు. జర్నలిస్టులను హతమార్చిన వారిని చట్టం ముందు దోషులుగా తేల్చే ప్రయత్నమే జరగలేదు. ఏ వ్యవస్థలలో జరుగుతున్న అన్యాయం 'సగటు జర్నలిస్టు' పోరాడుతున్నాడో.. అవే 'వ్యవస్థల' కారణంగా జర్నలిస్టు బలవుతున్నాడు. చివరికి అవే వ్యవస్థల కారణంగా న్యాయం దక్కకుండా పోతోంది. మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏంటంటే.. ఇప్పటి వరకు మీడియా సిబ్బందిపై జరిగిన దాడులలో 42 శాతం చట్టాన్ని అమలు చేసే సంస్థలే చేశాయి. యునెస్కో విడుదల చేసిన రిపోర్ట్ ఇది. ఈ దాడుల బాధితులలో 28 శాతం మంది జర్నలిస్టులు మహిళలే. దాదాపు 226 మంది జర్నలిస్టులు.. కొన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, రాజకీయేతర, సంఘ విద్రోహ శక్తులు, నేరస్థులకు లక్ష్యంగా మారారని సాక్షాత్తు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియానే ఓ రిపోర్ట్ విడుదల చేసింది. పర్యావరణానికి నష్టం కలుగుతోందంటూ.. కొందరు బడాబాబులకు వ్యతిరేకంగా పోరాడినందుకు, వాళ్లకు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు ఏకంగా 28 మంది జర్నలిస్టులను చంపేశారు మన దేశంలో. గౌరీ లంకేష్ తెలుసుగా. ఇండియన్ ఉమెన్ జర్నలిస్ట్. ముస్లింల హక్కులు, మైనారిటీల రక్షణ కోసం పోరాడుతున్నందుకు 2017 సెప్టెంబర్ 5న హత్య చేశారు. 2022లో జర్నలిస్టులపై ఈ దాడులు మరింత దారుణంగా జరిగాయి. ఆ ఒక్క ఏడాదిలోనే 67 మంది జర్నలిస్టులు, మీడియా సిబ్బందిని చంపేశారు. 2018తో పోల్చితే ఏకంగా 50 శాతం దారుణాలు పెరిగాయి. జర్నలిస్టులపై ఇన్ని దారుణాలు, దాడులు, హత్యలు జరుగుతుంటే.. ఓ ప్రత్యేక చట్టం చేయడానికి వీలు పడట్లేదా? ఫోర్త్ ఎస్టేట్‌ను గౌరవప్రదంగా, నిర్భయంగా మార్చేందుకు ఆమాత్రం చేయడానికి ఎవరూ ముందుకురావడం లేదా? జర్నలిస్టుల రక్షణను ఎలాంటి చట్టం కోరుకుంటున్నారు? డిటైల్స్ ఓ షార్ట్ బ్రేక్ తరువాత.. మీడియా ప్రతి ఒక్కరికి కావాలి. తాను ప్రజల మనిషిని చెప్పుకునే ప్రజాప్రతినిధికీ జర్నలిస్ట్ కావాలి. ఎంత పెద్ద స్టార్ అయినా.. తన ప్రమోషన్ల కోసం జర్నలిస్ట్ కావాలి. గల్లీలో ఉన్న కార్పొరేటర్ నుంచి ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రుల వరకు జర్నలిస్ట్ కావాలి. కాని, అతని రక్షణ బాధ్యత మాత్రం ఎవరికీ అక్కర్లేదు. అలా తయారైంది పరిస్థితి. దేశంలో జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రంలోని ప్రతి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూనే వస్తోంది ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా–%ూజ×%. కేంద్రం పనిని మరింత సులభతరం చేయడానికి.. మీడియా సిబ్బంది అరెస్టులు, తప్పుడు నిర్బంధాలు, బెదిరింపులపై ఏమేం చేయాలి, ఎలా రక్షణ కల్పించాలనే దానిపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు ఓ నివేదిక తయారు చేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దీన్ని ఆమోదించింది కూడా. కాని, అంతకు మించి ఒక్క అడుగు కూడా పడలేదు. ఆ నివేదికలో ప్రధానంగా మూడు ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా.. దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం ఒక జాతీయ చట్టాన్ని ఏర్పాటు చేయడం. దీంతో పాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కల్పించడం. ఫోర్త్ ఎస్టేట్ స్టేటస్ ఉన్న మీడియా సిబ్బందితో ఎలా వ్యవహరించాలో పోలీసులకు అవగాహన కల్పించటం.. వీటన్నింటినీ చేరుస్తూ ఒక చట్టం చేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. కనీసం జర్నలిస్టులపై దాడులను నివారించడానికి కమిటీలు వేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులు. కాని, ఆ విషయమై ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదు. ఇందాక చెప్పుకున్నట్టు.. కొందరు వ్యక్తులకు, ప్రభుత్వాలకు 'ఫస్ట్ టార్గెట్.. సాఫ్ట్ టార్గెట్'గా కనిపిస్తున్నది జర్నలిస్టే. ఏ ప్రభుత్వమైనా సరే ప్రశ్నించేవారిని కట్టడి చేయాలనే అనుకుంటుంది. ఈ ప్రయత్నంలో మోహన్‌బాబు లాంటి కొందరు వ్యక్తులు, కొన్ని ప్రభుత్వాలు క్రూరంగా ప్రవర్తిస్తుంటాయి కూడా. ఎందుకంటే.. ఈ ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వం కూడా నిజాయతీగా పని చేసే మీడియాను అంగీకరించలేదు కాబట్టి. ప్రతి ఒక్కరూ మీడియా గొంతు నులిమేస్తే చాలు.. అంతా గప్‌చుప్ అవుతుందనే భావనలో ఉంటారు కాబట్టి. నిజంగా.. జర్నలిస్టులు తప్పు చేస్తే, ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే.. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వాలకు అనేక మార్గాలు ఉన్నాయి. కాని, ఇప్పుడు జరుగుతున్నదేంటి..? ఏకంగా రాజద్రోహం కేసులు పెడుతున్నారు. తీవ్రవాదుల నియంత్రణకు ఉపయోగించే ఉపా చట్టాలను ప్రయోగిస్తున్నారు. కేసులతో ఎంత హింసించాలో అంతా చేస్తున్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాడకపోతే ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడుతుందని వారికి తెలియడం లేదు పాపం. మీడియాకు ఫుల్ పవర్స్ ఉంటాయని, వాళ్లేం చెప్పినా నడుస్తుందని చాలా మంది అనుకుంటుంటారు గానీ.. మీడియాకు అసలు స్వేచ్ఛే లేదని, జర్నలిస్టులు అత్యంత దారుణ పరిస్థితుల్లో ఉన్నారని అత్యధిక మందికి తెలీదు. వరల్డ్ మీడియా ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ఇండియా ర్యాంక్ ఎంతో తెలుసా.. 180. అంతకు ముందు 161వ ర్యాంక్‌లో ఉంటే మరింత దిగజారింది. నిజానికి కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మీడియా పరిస్థితి ఇంతే. 2002లో ఇదే వరల్డ్ మీడియా ఫ్రీడమ్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 150. ఇన్నేళ్లలో మీడియాకు స్వేచ్ఛను కల్పించడం అటుంచితే.. మరింత దారుణంగా తొక్కేయడమే కనిపిస్తోంది. కాకపోతే.. ఈమధ్య కొంత ఊరటనిస్తూ ఓ తీర్పు చెప్పింది సుప్రీంకోర్టు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలగకుండా.. జర్నలిస్టులు ఏ వార్త రాసినా సరే.. వాటిపై కేసులు పెట్టకూడదనే తీర్పు ఇచ్చింది. అదొక్కటే ప్రస్తుతానికి జర్నలిస్టులకు శ్రీరామరక్ష. జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్‌పై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది.

# మంచు ఫ్యామిలీలో వివాదానికి ఫుల్‌స్టాప్?

మంచు మోహన్ బాబు కుటుంబంలో నెలకొన్న వివాదం సద్దుమణిగినట్లేనా.. ఫ్యామిలీ వార్‌కు ఎండ్ కార్డు పడిందా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆదివారం మొదలైన ఈ వివాదం నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. తనపై మోహన్‌బాబు దాడిచేశారని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ తర్వాత మనోజ్, మౌనికపై మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తి పంపకాల విషయంలో కుటుంబ సభ్యులు కూర్చుని మాట్లాడుతుండగా గొడవ జరగడంతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఆదివారం మంచు మనోజ్ పోలీసులకు ఫోన్ చేసి తనపై తండ్రి మోహన్‌బాబు, ఆయన అనుచరులు దాడి చేశారని సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొలుత తమ కుటుంబంలో ఎలాంటి వివాదం లేదని మోహన్‌బాబు వర్గం మీడియాకు సమాచారం ఇచ్చినప్పటికీ, మనోజ్ వెనక్కి తగ్గకపోవడంతో ఫ్యామిలీ వార్ రోడ్డుకెక్కింది. సోమవారం మోహన్‌బాబు సైతం మంచు మనోజ్, మౌనిక తమపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మనోజ్ ఫిర్యాదుపైన, మోహన్‌బాబు కంప్లైంట్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మంగళవారం దుబాయి నుంచి మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణు హైదరాబాద్ వచ్చారు. ఆ తర్వాత మోహన్‌బాబు ఇంటి వద్ద మనోజ్, విష్ణు తరపున బౌన్సర్లు భారీగా మోహరించారు. ఒకానొక దశలో ఇరు



వర్గాలకు సంబంధించిన బౌన్సర్లు ఘర్షణకు దిగిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి తన తండ్రికి ఆరోగ్యం బాగోలేదని హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో మోహన్‌బాబును విష్ణు అడ్మిట్‌చేశారు. మరోవైపు పోలీసులు విచారణకు హాజరుకావాలంటూ మోహన్‌బాబు, మనోజ్‌కు నోటీసులు జారీ చేశారు. పోలీసుల విచారణకు హాజరైన తర్వాత మంచు మనోజ్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. మరోవైపు తన తండ్రి దేవుడిలాంటి వాడని వ్యాఖ్యలు చేయడంతో మంచు ఫ్యామిలీ వార్‌కు శుభం కార్డు పడిందనే చర్చ జరుగుతోంది.

**పోలీసుల విచారణ తర్వాత**

విచారణకు రావాలని పోలీసులు పిలవడంతో మంచు మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు. బుధవారం సాయంకాలం మీడియాతో మాట్లాడటానని, అన్ని విషయాలు వివరిస్తానని చెప్పిన మంచు మనోజ్ పోలీసుల విచారణ తర్వాత మీడియా సమావేశాన్ని రద్దు చేసుకున్నారు. తమ కుటుంబంలో చోటుచేసుకున్న వివాదం త్వరలోనే సమసిపోతుందని, తన తండ్రి దేవుడిలాంటి వారని, కొందరు వ్యక్తుల ప్రభావానికి ఆయన లోనయ్యారని మనోజ్ చెప్పుకొచ్చారు. మరోవైపు మోహన్‌బాబు ఆసుపత్రిలో చేరడం, కుటుంబ వివాదం రచ్చకెక్కడంతో అనేకమంది తీవ్రంగా విమర్శలు చేయడంతో పాటు.. సినీ రంగంలో కొందరు ప్రముఖులు ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని, రోడ్డుకెక్కద్దని చెప్పడంతో మనోజ్ ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు మోహన్‌బాబు సైతం మనోజ్‌తో వివాదానికి ఎండ్ కార్డు పెట్టాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మనోజ్, మోహన్‌బాబు మధ్య మధ్యవర్తిత్వం కోసం హైదరాబాద్ సిటీకి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి రాయబారం నడిపినట్లు తెలుస్తోంది.

**విష్ణు వెనక్కి తగ్గారా..**

ఎప్పుడు మంచి జోష్‌లో ఉండే విష్ణు ఫ్యామిలీ వివాదంలో కొంచెం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వివాదం చిలికి చిలికి గాలివానగా మారడంతో తండ్రి, కొడుకుల మధ్య సెటిల్‌మెంట్ కోసం విష్ణు ఒక అడుగు వెనక్కి వేశారనే ప్రచారం జరుగుతోంది. నిజంగానే మంచు ఫ్యామిలీలో వివాదం ఇంతటితో సద్దుమణుగుతుందా.. లేదా కొనసాగుతుందా అనేది తెలియాలంటే ఒకట్రెండు రోజులు వేచిచూడాల్సిందే.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

-మొదటిపేజీ తరువాయి

మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..

రాహుల్ గాంధీకి కేటీఆర్ రాసిన లేఖ..

గౌరవనీయులైన రాహుల్ గాంధీ గారు..

సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి.

ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది.

దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు.

బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు.

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది.

ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పించన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పించన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు.

# దెబ్బకు దిగొచ్చిన కాంట్రాక్టర్లు..

**హైదరాబాద్ :** కేసీఆర్ వల్ల కాలేదు.. అలా చూస్తూ ఉండిపోయాడు.. రేవంత్ హెచ్చరించాడు.. దెబ్బకు దారికొచ్చారు..ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడి గాయపడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది.దేశం మొత్తం అభివృద్ధి చెందుతోంది అంటాడు మోడీ. మా పరిపాలన కాలంలో నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కింది అంటాడు నితిన్ గడ్కరీ.. తెలంగాణకు మేం వేల కోట్లు ఇచ్చాం తెలుసా అంటాడు కిషన్ రెడ్డి. వాళ్ల మొహాలు తెల్ల మొహాలు వేసుకునేలాగా ఆ పనులు ఆరు సంవత్సరాలుగా ఎక్కడికక్కడే ఆగిపోయాయి. కెసిఆర్ ఒక్కరోజు కూడా పట్టించుకోలేదు. ఏదో తన నమస్తే తెలంగాణలో కేంద్రాన్ని విమర్శించే సమయం వచ్చినప్పుడు రాసుకుంటూ పోయాడు.ఆ పనులు ముమ్మాటికీ తలవంపులే. ప్రజల ముందు తలవంచుకునే తార్కాణాలే. పైగా ఆ పనులను అప్పగించిన కంపెనీ దివాలా తీసింది. అయినప్పటికీ మన రాజకీయ నాయకులు ఉపేక్షించారు.. నిశ్శబ్దాన్ని ప్రదర్శించారు. చివరికి ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. రేవంత్ రెడ్డి చర్నాకోల్ అందుకుని కొట్టేసరికి ఒక్కసారిగా కదలిక వచ్చింది. అఫ్కోర్స్ రాజకీయాలు వేరు, రాజకీయ లక్ష్యాలు వేరు.. అభివృద్ధి అనే మాట వచ్చేసరికి కచ్చితంగా నాయకుడికి ఒక దిశ అంటూ ఉండాలి. ఒక దశలో సాగుతూ ఉండాలి.. గుడ్ ఈ విషయంలో రేవంత్ రెడ్డిని అభినందించాల్సిందే. ఎటోచ్చి ఇది కిషన్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించే పరిణామం. అయితే దీని వెనుక ఏముందో తెలియదు గానీ.. ఒక ముక్కలో చెప్పాలంటే ఇది పోలవరం ప్రాజెక్టుకు తాత.. నమ్మి ఓట్లు వేసినందుకు జనం అనుభవిస్తున్న ఖర్మ.. అందుకు నిదర్శనమే ఉప్పల్ ? నారపల్లి ఫ్లైఓవర్ పనులు. సరిగా ఆరు సంవత్సరాల క్రితం ఫ్లై ఓవర్ నిర్మించాలని భావించారు. నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, ఇతర నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ పని కేంద్రం, రాష్ట్ర పరిధిలోది కాబట్టి.. కాంట్రాక్టులు కూడా ఉభయులకు అనుకూలమైన కంపెనీకి ఇచ్చేలాగా ఒప్పందాలు జరిగాయి. గాయత్రి కంపెనీ కాంట్రాక్టు పనులు దక్కించుకుంది. పనులు ప్రారంభించింది. అవి నత్త నడకను సరిపోలాయి. ఆరు సంవత్సరాల్లో 44 శాతం మాత్రమే పనులు పూర్తి చేసింది ఆ కంపెనీ.. 2018 లో 600 కోట్లతో ఈ పనులను అప్పుడు ప్రారంభించారు. పిల్లలు మాత్రమే పూర్తి చేశారు. మొత్తం 147 స్లాబులు వేయాల్సి ఉంది. ఇప్పటివరకు 37 మాత్రమే పూర్తి చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తికాకపోవడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ అసంపూర్తి పనులపై భారత రాష్ట్ర సమితి కేంద్రంపై యుద్ధం చేస్తున్నప్పుడు మాత్రమే ప్రస్తావించేది. ఆ తర్వాత సైలెంట్ అయిపోయేది. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం అప్పుడప్పుడు అలా టచ్ చేసి వదిలేది. ఒక్కరోజు కూడా ఈ పనులపై కేంద్రాన్ని అడగలేదు. నిలదీయలేదు. ఇక తెలంగాణలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు వంటి వాళ్లు ఒకరోజు కూడా దీనిపై రివ్యూ చేసింది లేదు. జనం బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ ఫ్లైఓవర్ కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. దివాలాలో ఉన్న గాయత్రి కంపెనీకి అధికారుల ద్వారా హెచ్చరికలు పంపించారు. పనులు ప్రారంభించక పోతే బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఫలితంగా ఆ కంపెనీ దిగివచ్చింది. పనులు ప్రారంభించింద. రోడ్లు భవనాల శాఖ పరిధిలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా చేశారు. పనులు నారపల్లి ప్రాంతంలోని సిపిఆర్ఐ దగ్గర మొదలయ్యాయి. ఈ రోడ్డు మీదిగానే ట్రాఫిక్ అనుమతిస్తున్నారు. ఫ్లై ఓవర్ పనులు మొదలుపెట్టారు.. త్వరలోనే ర్యాంపు నిర్మాణం చేసి.. పిల్లర్ల పనులు కూడా చేపడుతారని తెలుస్తోంది.హైదరాబాద్ ? యాదాద్రి ప్రాంతంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అందువల్ల దీనిని తగ్గించడానికి ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అప్పట్లో ప్రతిపాదించారు. ఆరు వర్షల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టాలని భావించారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి మేడిపల్లి, నాచారం, పీర్జాదిగూడ వరకు ఏకంగా 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్లైఓవర్ నిర్మిస్తారు. దీనికోసం 600 కోట్లు ఖర్చు అవుతుందని నాటి రోజుల్లో అంచనా వేశారు. ప్రభుత్వం విధించిన నాటి నిబంధనల ప్రకారం 2020 జూలైలోనే దీనిని పూర్తి చేయాలి. అయితే ఈ పనులు దక్కించుకున్న కంపెనీ దివాలా తీయడంతో ఎక్కడికక్కడే నిర్మాణం ఆగిపోయింది. ఆరు సంవత్సరాలుగా పిల్లర్లు అలంకార ప్రయంగా మిగిలిపోయాయి. ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడి గాయపడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. అయితే పనులు డెడ్ లైన్ లోపు జరుగుతాయా.. మళ్లీ ఆగుతాయా.. అనేది తేలాల్సి ఉంది.

## బీజేపీ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సామాజిక సమీకరణాలు కీలకం కావటంతో..ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బీజేపీ నుంచి బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వటం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎస్సీ వర్గీకరణ ..బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బీజేపీ ఓటింగ్ శాతం..సీట్లు పెంచుకుంది.

తెలుగు రాష్ట్రాల పై గురి దింతో, తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణలో కొత్తగా బీజేపీ అధ్యక్షుడిగానూ బీసీ నేతకే అవకాశం ఇవ్వనున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ నుంచి పలువురు బీసీ నేతలు ఎంపీలుగా ఉన్నారు. ఓబీసీ విభాగం అధ్యక్ష బాధ్యతలు తెలంగాణ నేతకే అప్పగిం చారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలం చాటాలనే లక్ష్యంతో బీజేపీ అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో టీడీపీ – జనసేన మద్దతు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో.. హైదరాబాద్ లోనూ ఆ రెండు పార్టీల మద్దతు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది. పొత్తులు – బలోపేతం ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఏపీ విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా ఆ రెండు పార్టీలకు మద్దతుగా నిలుస్తున్న రెండు ప్రధాన సామాజిక వర్గాల మద్దతు పరోక్షంగా ఉండటంతో.. ఇప్పుడు బీసీ వర్గాల పైన గురి పెట్టింది. అందులో భాగంగా ఏపీకి సైతం బీసీ వర్గానికి చెందిన నేతనే ఏపీ బీజేపీ పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. భవిష్యత్ రాజకీయాల్లో పొత్తులో ఉంటూనే.. సొంతంగా ఎదగటం పైన బీజేపీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆసక్తికర నిర్ణయాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

## 'తెలంగాణ' హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించారు: హరీశ్ రావు

**2009 లోపు తెలంగాణ ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసి ఉండేవారు కాదన్న హరీశ్ రావు**

**2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందన్న హరీశ్ రావు**

**నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేస్తేనే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్న మాజీ మంత్రి**

తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ 2004లో తమతో పొత్తు పెట్టుకుందని, కానీ హామీని నెరవేర్చకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించాల్సి వచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2009లోపు తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసేవారు కాదన్నారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తామన్న హామీని నెరవేర్చకపోవడంతో కేసీఆర్ నిరాహార దీక్షకు దిగారన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేయకుంటే కనుక డిసెంబర్ 9వ తేదీ నాటి ప్రకటనే ఉండేది కాదన్నారు. సోనియాగాంధీ దయతలిచి తెలంగాణ ఇచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి భిక్ష వల్లనో తెలంగాణ రాలేదని... కేసీఆర్, తెలంగాణ ప్రజల పోరాటం వల్ల వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పుడు ఏనాడైనా ఉద్యమంలో పాల్గొన్నాడా? అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలని నాడు జేఏసీ చైర్మన్ పిలుపునిస్తే రేవంత్ రెడ్డి చేయలేదని విమర్శించారు. ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ చరిత్రను మార్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ కేంద్రంగా రేవంత్ మంత్రాంగం!

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి మద్దతు కోరుతూ ఇప్పటికే రేవంత్ పలు అంశాల పైన కేంద్రాన్ని కలిసారు. తాజా పర్యటనలో మరోసారి రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టుల అనుమతులు.. ఆర్ధిక పరమైన అంశాల పైన చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు అనుమతుల పైన రేవంత్ చర్చిస్తారని సమాచారం. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్ మెంట్ రేవంత్ కోరారు. వారితో వరుసగా సమావేశాలు జరగనున్నాయి. హామీల అమలు ఈ పర్యటనలోనే రేవంత్ పార్టీ ముఖ్య నాయకత్వంతో చర్చలు చేయనున్నారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పైన చర్చ జరుగుతోంది. రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీ సందర్భంలో ఈ అంశం చర్చకు వస్తోంది. కాగా, రేవంత్ ఈ అంశం పైన ఆచి తూచి స్పందిస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రుణమాఫీ చేసిన రేవంత్ ప్రభుత్వం.. జనవరిలో సంక్రాంతి తరువాత రైతుభరోసా చెల్లించేలా ఆర్ధిక వనరులను సమీకరించుకుంటోంది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రైతుభరోసా అమలు అర్హతల పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. సంక్రాంతి తరువాత రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ఇప్పటికే రేవంత్ స్పష్టత ఇచ్చారు.

హైకమాండ్ తో చర్చలు ఇక, రాజకీయ నియామకాల పైన రేవంత్ పార్టీ నాయకత్వంతో చర్చించనున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ పై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు. క్యాబినెట్ విస్తరణపై ఆశావహులు ఇప్పటికే ఎదురు చూస్తున్నారు. ఈ నెల 16న తిరిగి తెలంగాణ అసెంబ్లీ సమావేశా లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో పాలనా పరంగా తీసుకొచ్చే కీలక మార్పులతో పాటుగా హైడ్రా అంశం పైన సభలో చర్చించనున్నారు. దీంతో పాటుగా రెవిన్యూ చట్టాల పైన నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం అవుతున్న వేళ రేవంత్ తన ఢిల్లీ పర్యటనలో పార్టీ ముఖ్య నేతలతో మంత్రాంగం ఆసక్తి కరంగా మారుతోంది.

## ముహూర్తం... కుదిరినట్టేనా

**మెదక్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే జనంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఆయన ముందుగా డిసెంబరు 9వ తేదీ నుంచి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అన్నది మాత్రం సందేహంగా మారింది. కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావడంతో ఇక అసెంబ్లీ సమావేశాలకు హాజరై కేసీఆర్ రాజకీయాల్లో రీ ఎంట్రీ ఇస్తారా? లేదా? అన్నది గులాబీ పార్టీలో ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ సమావేశాలకు రావాలంటూ కాంగ్రెస్ నేతలు ఛాలెంజ్ ల మీద ఛాలెంజ్ లు విసురుతున్న నేపథ్యంలో ఆయన సభకు వచ్చి తన ప్రసంగాలతో అధికార పార్టీని ఇరుకున పెట్టే అవకాశాలు లేకపోలేదని గులాబీ పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి తర్వాత జనంలోకి వచ్చి ప్రభుత్వ నిర్ణయాలకు, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా పర్యటనలు చేస్తారంటున్నారు.2023 ఎన్నికల ఫలితాలు వస్తుండగానే నేరుగా కారులో ఎర్రవెల్లిలోని ఫాం హౌస్ కు వెళ్లిపోయిన కేసీఆర్ ఇక పెద్దగా ఎక్కడా కనిపించలేదు. తర్వాత బాత్ రూంలో జారిపడి కాలు తుంటె విరగడంతో కొంత కాలం విశ్రాంతి తీసుకున్నారు. తర్వాత కుమార్తె కవిత జైలుకెళ్లడంతో ఇక ఆయన బయటకు రాలేదు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చినప్పటికీ జీరో రిజల్ట్ రావడంతో ఆ ఎన్నికల ఫలితాల తర్వాత అస్సలు బయటకు రావడం లేదు. పార్టీ నుంచి ముఖ్యమైన నేతలు వెళ్లిపోతున్నా పట్టించుకోవడం లేదు. పెద్దగా ఆయన సీరియస్ గా తీసుకోలేదు. ఇది రాజకీయాల్లో సాధారణమేనని భావించినట్లున్నారు. అందుకే నేతలు వెళ్లిపోకుండా ఎలాంటి హడావిడి చేయలేదు. ఆయనకు రాజకీయాలు కొత్త కాదు. ఎటు పవర్ ఉంటే అటు వైపు వెళ్లేవారు ఎక్కువ మంది ఉంటారన్నది ఆయనకు తెలుసు. అయితే తాను బలంగా నమ్మిన వారు వెళ్లిపోవడాన్ని మాత్రం ఒకింత కేసీఆర్ జీర్ణించుకోలేకపోయారంటున్నారు ముఖ్యంగా కె. కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి నేతలు పార్టీని వీడినప్పుడు కేసీఆర్ ఒకింత బాధపడ్డారని, మిగిలిన వాళ్ల విషయంలో పెద్దగా రెస్పాండ్ కాలేదని గులాబీ పార్టీ నేతలు చెబుతారు. అయినా సరే వారిని ఆగాలని కేసీఆర్ కోరలేదు. పార్టీ బాధ్యతలను కూడా పూర్తిగా కుమారుడు కేటీఆర్ కు అప్పగించారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. ఎవరైనా నేతలు కలవాలనుకుంటే కేసీఆర్ తో మాట్లాడాలనుకుంటే ఫాం హౌస్ కు వెళ్లాల్సిందే. అక్కడి నుంచి పిలుపు వస్తే తప్ప నేతలు వెళ్లే అవకాశం లేదు. అందుకే నేతలకు కూడా ఆయన దూరంగా ఉన్నారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మహబూబ్ నగర్ లోనే ఈ విషయం చెప్పారు. తనను ఓడించినా ఒరిగేదేమీ లేదని, తాను ఫామ్ హౌస్ లో వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన కేసీఆర్ అదే మాటకు కట్టుబడి అలాగే ఉంటూ వస్తున్నారు. జిల్లాల పర్యటనలకు కూడా రావడం లేదు. పార్టీ ముఖ్యమైన కార్యక్రమాలను కూడా పట్టించుకోవడం లేదు.




# 34కి.మీ మైలేజీ ఇచ్చే కారుకు EMI ఎంత?

ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, పూర్తి మొత్తాన్ని చెల్లించే బదులు, మీరు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. దీని కోసం మీరు డౌన్ పేమెంట్, ఈఎంఐ గణనను అర్థం చేసుకోవాలి. మారుతి సుజుకి వ్యాగన్ఆర్ సిఎన్జి. మారుతి సుజుకి కార్లు సామాన్యులకు సైతం అందుబాటు ధరల్లో ఉంటాయి. మంచి మైలేజీని కూడా ఇస్తాయి. ఇండియన్ మార్కెట్లో బాగా ఇష్టపడే ఈ కార్లలో విభిన్న మోడల్స్ ఉన్నాయి. ఈ కార్లలో ఒకటి మారుతి సుజుకి వ్యాగన్ఆర్. కంపెనీ ఈ కారు C N G వెర్షన్‌ను కూడా విక్రయిస్తుంది. మీరు ఈ కారును కొనుగోలు చేయాలనుకుంటే, పూర్తి మొత్తాన్ని చెల్లించే బదులు, మీరు ఫైనాన్స్ కూడా చేయవచ్చు. దీని కోసం మీరు డౌన్ పేమెంట్, ఈఎంఐ గణనను అర్థం చేసుకోవాలి. మారుతి సుజుకి వ్యాగన్ఆర్ సిఎన్జి బేస్ మోడల్ ఎల్ఎక్స్ఐ దీని ఆన్-రోడ్ ధర ఢిల్లీలో రూ. 6 లక్షల 45 వేలు. నగరాలను బట్టి ఈ ధర మారవచ్చు. దీని బేస్ మోడల్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 1 లక్ష డౌన్ పేమెంట్ చెల్లించాలి. ఈ కారును కొనుగోలు చేయడానికి, మీరు 9.8 శాతం వడ్డీ రేటుతో 5 సంవత్సరాల పాటు బ్యాంక్ లేదా ఫైనాన్స్ కంపెనీ నుండి రుణం తీసుకుంటే, మీకు రూ. 5.45 లక్షల వరకు రుణం లభిస్తుంది. ఇప్పుడు మీరు బ్యాంక్ లేదా కంపెనీ తీసుకున్న ఈ లోన్‌ని EMI రూపంలో తిరిగి చెల్లించాలి. మీరు 5 సంవత్సరాల పాటు వడ్డీ రేటుతో సహా మొత్తం రూ.6.91 లక్షలు బ్యాంకుకు చెల్లించాలి. ఈ రుణాన్ని తిరిగి చెల్లించడానికి మీరు ప్రతి నెలా రూ. 11,000 EMI చెల్లించాలి. రుణం, వడ్డీ రేటు మీ క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుందని తెలుసుకోవడం ముఖ్యం.

# 5 నెలల వ్యాలిడిటీ, 320G B డేటాతో బీఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్!

బీఎస్ఎన్ఎల్ చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తుంది. ఇది కాకుండా, కంపెనీ అనేక చౌక రీఛార్జ్‌లను కలిగి ఉంది. మీరు వాటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ప్రైవేట్ కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో ప్రజలు BSNL వైపు మొగ్గు చూపుతున్నారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది కస్టమర్లు తమ నంబర్లను ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ BSNL కి పోర్ట్ చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లను అందజేయడమే దీనికి కారణం. ఈ సిరీస్‌లో బీఎస్ఎన్ఎల్ 5 నెలల చెల్లుబాటుతో కొత్త, చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఇది ఇతర టెలికాం కంపెనీల కంటే చాలా చౌకగా ఉంటుంది.




ప్రైవేట్ కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో ప్రజలు BSNL వైపు మొగ్గు చూపుతున్నారు. అటువంటి పరిస్థితిలో చాలా మంది కస్టమర్లు తమ నంబర్లను ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం సంస్థ BSNL కి పోర్ట్ చేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లను అందజేయడమే దీనికి కారణం. ఈ సిరీస్‌లో బీఎస్ఎన్ఎల్ 5 నెలల చెల్లుబాటుతో కొత్త, చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌ను ప్రారంభించింది.

ఇది ఇతర టెలికాం కంపెనీల కంటే చాలా చౌకగా ఉంటుంది. ఈ ప్లాన్‌ని యాక్టివేట్ చేయడానికి కస్టమర్ రూ.997 వెచ్చించాల్సి ఉంటుంది. ఇది కస్టమర్‌కు 160 రోజులు (5 నెలలు) చెల్లుబాటును ఇస్తుంది. ఇది కాకుండా, రోజుకు 2GB హై-స్పీడ్ డేటా అందుబాటులో ఉంటుంది అంతకాకుండా ఇది 160 రోజుల్లో మొత్తం 320GB డేటా లభిస్తుంది. రోజువారీ 100 ఉచిత SMS, అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. రూ. 997 ఈ గొప్ప బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ప్లాన్‌లో కస్టమర్ ఆల్ ఇండియా ఫ్రీ రోమింగ్, జింగ్ మ్యూజిక్ BSNL ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరేనా గేమ్స్, గేమ్ఆన్ ఆస్ట్రోటెల్ వంటి అనేక సేవలను పొందుతారు. బీఎస్ఎన్ఎల్ కొత్త రూ. 997 రీఛార్జ్ ప్లాన్ దీర్ఘ కాల వ్యాలిడిటీ, చౌక డేటా, కాలింగ్ సేవలను కోరుకునే కస్టమర్లకు గొప్ప ఆప్షన్ అనే చెప్పాలి. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ఎక్కువ కాలం చెల్లుబాటు పొందుతారు. అలాగే డేటా ప్రయోజనం కూడా పొందుతారు. ఇతర కంపెనీలతో పోలిస్తే బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ ఉత్తమమైనది. బీఎస్ఎన్ఎల్ చాలా చౌక రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తుంది. ఇది కాకుండా, కంపెనీ అనేక చౌక రీఛార్జ్‌లను కలిగి ఉంది.




# ఆయుష్మాన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు

ఉద్యోగం, వ్యాపారాల నుంచి రిటైర్ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకునే సీనియర్ సిటిజన్లందరూ ఎదుర్కొనే పెద్ద సమస్య అనారోగ్యం. వివిధ రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలు ఎప్పుడూ దాడి చేస్తుంటాయి. వారికి వచ్చే పింఛన్లు, ఇతర ఆదాయంలో ఎక్కువ భాగం ఆస్పత్రిలో వైద్య ఖర్చులకు సరిపోతాయి. ఇక పేదవారి సంగతి అయితే చెప్పనవసరం లేదు. వైద్యం చేయించుకోవడానికి డబ్బులు సరిపోక తీవ్ర అవస్థలు పడతారు. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం జేఏవై)లో రూ.5 లక్షల వరకూ ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. దీనికోసం 70 ఏళ్ల దాటిన వారందరూ ఆయుష్మాన్ వే వందన కార్డును తీసుకోవాలి. ఈ కార్డును ప్రారంభించిన రెండు నెలలలోపే 25 లక్షల మంది నమోదు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2024 అక్టోబర్ 29వ తేదీన ఆయుష్మాన్ వే వందన కార్డును ప్రారంభించారు. అనంతరం రెండు నెలల్లోనే దాదాపు 25 లక్షల మంది ఈ కార్డు తీసుకున్నారు. దీని ద్వారా 70 ఏళ్లు, అంత కంటే ఎక్కువ వయసున్న సీనియర్ సిటిజన్లందరికీ వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకూ ఉచితం వైద్యం అందిస్తారు. గతంలోనే ఈ పథకం అమల్లో ఉంది. దాని ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల విలువైన వైద్యం అందించేవారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఇది వర్తించేది. ఇప్పుడు ఆ కుటుంబాల్లోని సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా రూ.5 లక్షల వైద్య సాయం అందించేందుకు ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా దీన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలోని అతి పెద్ద ఆరోగ్య పథకంగా పీఎంజేఏవైని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018 సెప్టెంబర్ 23న జార్ఖండ్ లో దీన్ని ప్రారంభించారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా కవరేజీ అందుతుంది. పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా నగదు రహిత చికిత్సలు అందుతాయి. మందులు, చికిత్స రుసుము, డాక్టర్ ఫీజు, ఓటీ-ఐసీయూ ఫీజులు దీనిలోనే ఉంటాయి. సాధారణంగా కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దవారు ఉంటారు. వీరిలో పెద్దవారికి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

# బ్యాంకులకు ఆర్బీఐ సూచనలు


దేశంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఇటీవల కాలంలో టెక్నాలజీ విపరీతంగా పెరిగింది. అన్ని పనులు ఆన్ లైన్ లో సులువుగా జరిగిపోతున్నాయి. ముఖ్యంగా బ్యాంకు లావాదేవీలను ఇంటి నుంచే చాలా వేగంగా చేసుకునే వీలు కలిగింది. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పొందాలన్నా, ఆర్థిక లావాదేవీలు చేయాలన్నా బ్యాంకు ఖాతా చాలా అవసరం. చాలా మంది తమ అవసరాల కోసం బ్యాంకు ఖాతాలను ప్రారంభిస్తారు. ఒకటి, రెండు స్లారు లావాదేవీలు జరిపి వదిలేస్తారు. ఇక వాటిని పట్టించుకోవడంతో డియాక్టివ్ అయిపోతాయి. అయితే ఈ డియాక్టివ్ నిబంధనలలో మార్పులు రానున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఇండియా (ఆర్బీఐ) సూచనలు, సలహాల మేరకు బ్యాంకులు తమ కార్యకలాపాలు జరుపుతాయి. వడ్డీ రేట్ల విధింపు, డిపాజిట్ల సేకరణ తదితర విషయాన్ని ఆ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయి. బ్యాంకుల నిబంధనల్లో వచ్చే మార్పులకు ఆర్బీఐ నిర్ణయాలే ఆధారమవుతాయి. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాల డియాక్టివేషన్ కు సంబంధించి ప్రస్తుత నిబంధనలను మార్చాలని కోరుతూ ఆర్బీఐకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఫారసులు చేసింది. బ్యాలెన్స్ విచారణ తదితర ఆర్థికేతర కార్యకలాపాలు సైతం ఖ్షాతాను యాక్టివేట్ గా ఉంచడానికి సరిపోయేలా పరిగణించాలని కోరింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సీఎస్ శెట్టి ఇటీవల మాట్లాడుతూ ప్రభుత్వం సహాయం కోసం ఖాతాను తెరిచే వారిలో చాలామంది పరిమితంగానే ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారన్నారు. ఖాతాను ప్రారంభించిన తర్వాత కొన్నిసార్లు మాత్రమే నిధులను ఉపసంహరించుకుంటారన్నారు. నిర్ణీత కాలంలో లావాదేవీలు జరగకపోవడం వల్ల ఈ ఖాతాలు డీయాక్టివ్ అవుతున్నాయన్నారు. దీని వల్ల పలు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఆర్థిక లావాదేవీలు జరగకపోయినా ఆర్థికేతర చర్యలు అంటే ఖాతా తనిఖీ వంటివి జరుగుతుంటే వాటిని కొనసాగించాలన్నారు. ఈ మేరకు నిబంధరలను మార్పు చేయాలని ఆర్బీఐని కోరారు. ఎస్బీఐ సిఫారసులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు బ్యాంకులన్నింటికీ ఆదేశాలు జారీ చేసింది. స్తంభింపజేసిన ఖాతాలను సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరింది. దీంతో బ్యాంకులన్నీ ఆ మేరకు చర్యలు తీసుకున్నాయి. ఎస్బీఐ కూడా వెంటనే రంగంలోకి దిగింది. అయితే ఇలాంటి డియాక్టివ్ ఖాతాలు ఎన్ని ఉన్నాయో స్పష్టంగా తెలపలేదు. ఎక్కువ కాలం పాటు ఆర్థిక లావాదేవీలు జరగని ఖాతాలను క్రియారహిత ఖాతాలు ఉంటారు. కొందరు కస్టమర్లు తమ ఖాతాలను పట్టించుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. బ్యాంకు నిబంధనల ప్రకారం కొంతకాలానికి ఇవి డియాక్టివ్ అవుతాయి. అనంతరం వాటిలో ఉన్న నగదును తీసుకునే, జమ చేసుకునే అవకాశం ఖాతాదారులకు ఉండదు. వీటిపై ప్రస్తుతం ఆర్బీఐ కొత్తగా చర్యలు తీసుకోనుంది.

# గూగుల్ యూజర్లకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి ఏఐ పవర్డ్ ఫీచర్లు

ప్రస్తుతం ఏ విషయం గురించి తెలుసుకోవాలన్నా గూగుల్ లో సెర్చ్ చేయడం అందరికీ అలవాటు. గుండుసూది నుంచి అంతరిక్షం వరకూ అన్ని అంశాలు దానిలో ఉంటాయి. చేతిలో సెల్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచ మంతా దగ్గర ఉన్నట్టే. గూగుల్ కూడా కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు అనేక అప్ డేట్లు చేస్తుంది. దీనిలో భాగంగా ఆండ్రాయిడ్ పరికరాల కోసం ఆర్టిఫీషియల్ పవర్డ్ ఫీచర్ల కొత్త సెట్ ను ప్రారంభించింది. ఆండ్రాయిడ్ 15 పరికరాలన్నింటికీ దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గూగుల్ తెలిపిన వివరాల ప్రకారం కొత్త సెట్ ఏఐ ఫీచర్లు వినియోగదారులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వీటిలో ఆడియో క్యాప్షన్లు, ఇమేజ్ వివరణలు, కొత్త స్టిక్కర్ కాంబో తదితర వాటిని ప్రవేశపెట్టారు. అలాగే గూగుల్ పిక్సెల్ స్మార్ట్ ఫోన్ల కోసం ప్రత్యేకంగా అదనపు ఫీచర్లను విడుదల చేశారు. ఇవన్నీ రాబోయే కొన్ని వారాల్లో అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. గూగుల్ కొత్త ఏఐ ఫీచర్ల ప్రత్యేకతలను తెలుసుకుందాం.

ఎక్స్‌ప్రెసివ్ క్యాప్షన్ ఫీచర్ లో భాగంగా మీకు క్యాప్షన్ పంపిన వారి భావోద్వేగాన్ని తెలుసుకోవచ్చు.




వాల్యూమ్,టోన్, పదాల కంటే శబ్దాలపై ఎక్కువ శ్రద్ధ పెడుతుంది. క్యాప్షన్లలో గుసగుసలు, చీర్స్, చప్పట్లు అన్ని తెలుస్తాయి. అంధులు, తక్కువ కంటి చూపు ఉన్నవారి కోసం ఇమేజ్ క్యూఅండ్ఏ ఇన్ లుక్ అవుట్ అనే ఫీచర్ చాలా ఉపయోగపడుతుంది. మీ పరిసరాల గురించిన సమాచారాన్ని మీకు అందిస్తుంది. ఈ యాప్ ద్వారా ఒక ఫొటోను తీసి అప్ లోడ్ చేయండి. దాని గురించి వివరాలు మీకు బిగ్గరగా పైకి చెబుతుంది. ఎమోజీ కిచెన్ అనే ఫీచర్ తో మీకు కావాల్సిన ఎమోజీలను రూపొందించుకునే వీలుంటుంది. దీని ద్వారా రెండు ఎమోజీలను కలిపి ఓ ప్రత్యేకమైన స్టిక్కర్ గా మార్చుకోవచ్చు. ఇది ఆపిల్ లోని జెన్మోజీని పోలి ఉంటుంది. కానీ అది ఇంకా అందుబాటులోకి రాలేదు. ఎమోజీ కిచెన్ మాత్రం అందరికీ అందుబాటులో ఉంది. క్యూఆర్ కోడ్ ఫీచర్ తో ఫొటోలు, వీడియోలు, పత్రాలను వేరొకరికి పంపడం మరింత సులభంగా, సురక్షితంగా ఉంటుంది. ముందుగా మీరు పంపాలనుకున్న మీడియా ఫైల్ ను ఎంపిక చేసుకోవాలి. క్యూఆర్ కోడ్ ను నొక్కాలి. సురక్షిత బదిలీ కోసం ఇతరులను స్కాన్ చేయాలి. గూగుల్ డిస్క్ ఫీచర్ ద్వారా మెరుగైన స్కాన్ సేవలు పొందవచ్చు. రశీదులు, పత్రాలు, గుర్తింపు కార్డులను సరైన కాంట్రాస్ట్, వైట్ బ్యాలెన్స్ తో మాన్యువల్ ఎడిటింగ్ లేకుండా సేవ్ చేసుకోవచ్చు. వాటిని ఫొటో తీసిన వెంటనే ఈ ఫీచర్ ద్వారా డిజిటల్ వెర్షన్ లో సేవ్ అవుతాయి.

# ఒక్క అక్షరంతో రెండు కంపెనీల మధ్య వివాదం



మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ లిమిటెడ్ నుంచి విడుదల కానున్న ఎలక్ట్రిక్ కారు పేరు మారింది. మహీంద్రా బీఈ 6ఈ పేరుతో లాంచింగ్ సమయంలో ఈ కారును విడుదల చేశారు. ఈ పేరుపై ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో అభ్యంతరం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో పేరులో స్వల్పంగా మార్పు చేయాలని మహీంద్రా నిర్ణయించింది. ఇక నుంచి బీఈ 6గా పిలవనుంది. ఇండిగా అభ్యంతరాల నేపథ్యంలో ఈ అనే అక్షరాన్ని తొలగించింది. ఒక్క చిన్న అక్షరంతో రెండు దిగ్గజ కంపెనీల మధ్య వివాదం రేగింది. మహీంద్రా కంపెనీ ఇటీవల ఈవీ విభాగంలో బీఈ 6ఈ అనే మోడల్ కారును ఆవిష్కరించింది. 2025 ఫిబ్రవరిలో మార్కెట్ లోకి విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించింది. అయితే 6ఈ అనే పేరుపై ఇండిగో సంస్థ అభ్యంతరం వ్యక్తం చేసింది. తాము 6ఈ బ్రాండింగ్ ను ఇప్పటికే వివిధ సేవల్లో వినియోగిస్తున్నామని తెలిపింది. విమాన సర్వీసులతో పాటు 6ఈ ఫ్లెక్స్, 6ఈ లింక్, 6ఈ ప్రైమ్ తదితర వాటిని అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపింది. ఈ నేపథ్యంలో మహీంద్రా కంపెన తన కారు 6ఈ పేరు పెట్టడాన్ని ఖండించింది. వివాదం కోర్టు వరకూ వెళ్లడంతో మహీంద్రా కంపెనీ తన కారు పేరు మార్చడానికి నిర్ణయం తీసుకుంది. తన కారులోని ఈ అనే పేరును తొలగించింది. ఇండిగో నిరాధర ఆరోపణలు చేస్తోందని, దీనిపై కోర్టులో తమ పోరాటం కొనసాగుతుందని వెల్లడించింది. తమ ఖాతాదారులకు మెరుగైన ఉత్పత్తులను పరిచయం చేయడం, మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపింది.మహీంద్రా కంపెనీ ప్రతినిధులు ఈ విషయంపై స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఇండిగో సంస్థ వాడుతున్నబ్రాండింగ్ 6ఈ అని, తమ కొత్త కారు పేరు బీఈ 6ఈ అని వివరణ ఇచ్చారు. తాము కేవలం 6ఈ అనే పేరును మాత్రమే వాడడం లేదని, దానికి ముందు బీఈ కూడా ఉందని తెలిపారు. కాబట్టి ఈ పేర్ల మధ్య తేడాలు ఉన్నాయన్నారు. ఏది ఏమైనా ఇండిగో విమానయాన సంస్థ అభ్యంతర నడుమ తన కారు పేరును స్వల్పంగా మార్పు చేయాలని మహీంద్రా కంపెనీ నిర్ణయించుకుంది. ఈ కారు విడుదల ముందే వివాదంలో చిక్కుకోవడంతో ఈ చర్యలు తీసుకుంది.

కేవలం ఒక్క ఈ అనే చిన్న అక్షరం రెండు పెద్ద కంపెనీల మధ్య వివాదానికి కారణమైంది.



# జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్‌తో బృందాకరత్ భేటీ

రాంఛి : జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్‌తో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ భేటీ అయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ శక్తులను ఓడించి లౌకిక శక్తులు ఘన విజయం సాధించిన సందర్భంగా హేమత్ సోరేన్‌కు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో బృందాకరత్‌తో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్ విప్లవ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రఫుల్ లిండా, సమీర్ దాస్, సంజయ్ పాశ్వన్ కూడా పాల్గొన్నారు. జార్ఖండ్ అసెంబ్లీ స్పీకర్‌గా జెఎంఎం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ మహతో వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఘనత సాధించిన తొలి నేతగా ఆయన నిలిచారు. సోమవారం నుంచి జార్ఖండ్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి. రెండో రోజున సమావేశాల్లో స్పీకర్‌గా మహతో పేరును ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రతిపాదించారు. జెఎంఎం ఎమ్మెల్యే మధుర ప్రసాద్ మహతో బలపర్చారు. సంతాల్ పరగణాల డివిజన్‌లోని నాలా అసెంబ్లీ నుంచి ఇటీవల ఎన్నికల్లో మహతో విజయం సాధించారు. 2005లో తొలిసారిగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన 2009 ఎన్నికల్లో మినహా 2014, 2019ల్లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గత అసెంబ్లీలోనూ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# సమాఖ్య స్ఫూర్తితో ఆర్థిక కేటాయింపులు

తిరువనంతపురం : దేశ ఆర్థిక వ్యవస్థను పరిరక్షించే బృహత్తర బాధ్యత 16వ ఆర్థిక సంఘానిదని, అలాంటి బాధ్యతను సమాఖ్య స్ఫూర్తికి విఘాతంగా కలగకుండా నిర్వర్తించాలని కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సంతృప్తికర తోడ్పాడు ఉంటేనే రాష్ట్రాల ప్రగతి సాధ్యమని ఆయన తెలిపారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా 16వ ఆర్థిక సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ అరవింద్ పనగారియా నేతృత్వంలోని బృందం కేరళలో పర్యటిస్తోంది. తొలి రోజైన మంగళవారం ఆర్థిక సంఘం బృందానికి బాలగోపాల్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళకు నిధుల కేటాయింపుల్లో న్యాయం చేయాలని విన్నవించారు. 'కేరళ అభివృద్ధి నమూనా' కింద రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఈ విజయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో లభించిన పురస్కారాలు, ప్రశంసలు గురించి గుర్తు చేశారు. అయితే మౌలిక వసతుల అభివృద్ధిలో కేరళ సాధించాల్సింది ఇంకా చాలా ఉందని, ఇందుకు కేంద్రం, ఆర్థిక సంఘం సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఉన్నత విద్య, పరిశోధన వంటి రంగాల్లో చేయాల్సింది చాలా వుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని వున్నప్పటికీ ఈ అంతరాలను పూడ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే వుందని చెప్పారు. 10 నుండి 15వ ఆర్థిక సంఘం వరకు కేంద్రం నిధుల్లో కేరళ వాటా తగ్గిపోవడాన్ని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. 10వ ఆర్థిక సంఘంలో 3.88 శాతం వాటా రాగా 15వ ఆర్థిక సంఘం నాటికి అది 1.92 శాతానికి పడిపోయిందన్నారు. పర్యావరణ విపత్తుల వల్ల ఆర్థికంగా ఎన్ని ఎదురు దెబ్బలు రాష్ట్రాభివృద్ధి



కోసం కేరళ ప్రభుతవం కృషి చేస్తోందని, ఇందుకు కేంద్రం కూడా చేయూతనందించాలని కోరారు. ప్రకృతి విపత్తుల వేళ ఆర్థికంగా ఆదుకోవాల్సిన కేంద్రం ఆ పని చేయడం లేదన్నారు. 16వ ఆర్థికసంఘంగానైనా కేరళకు ఆర్థిక కేటాయింపులు విషయంలో న్యాయం చేయాలని కోరారు. అభివృద్ధి వికేంద్రీకరణలో కేరళ ఆదర్శనీయమైన కృషి చేస్తోందని తెలిపారు. స్థానిక ప్రభుత్వాలకు నిధులను అందచేయడంలోనూ, వారి కార్యకలాపాలను వికేంద్రీకరించడంలోనూ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేరళ ముందుందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక, ద్రవ్యపరమైన ఆందోళనలను పరిష్కరించాల్సిందిగా కోరారు. అభివృద్ధి ప్రాధాన్యతలను అమలు చేయాల్సిందిగా కోరుతూ 16వ ఆర్థిక సంఘం సభ్యులకు బాలగోపాల్ మెమోరాండాన్ని అందచేశారు.

# విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యుపిలో నిరసనలు



నోయిడా : ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయి. మంగళ వారం నోయిడా, ఘజియాబాద్‌ల్లో 4 వేలకు పైగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. పూర్వాంచల్ విద్యుత్ విత్రణ్ నిగం లిమిటెడ్ (పియువివిఎన్‌ఎల్), దక్షిణాంచల్ విద్యుత్ విత్రణ్ నిగం లిమిటెడ్ (డివివిఎన్‌ఎల్) అనే రెండు డిస్కంలను ప్రైవేటీకరణకు ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (యుపిపిసిఎల్) అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు ఈ చర్యకు దిగారు. యుపి విద్యుత్ కర్మాచారి సంయుక్త సంఘర్షణ సమితి (వికెఎస్‌ఎస్‌ఎస్) నేతృత్వంలో ఉద్యోగులు నిరసనలు చేపడుతున్నారు. మరో వైపు నిరసనలు అణిచివేయడానికి యుపి ప్రభుత్వం నిరంకుశ చర్యలకు దిగుతుంది. యుపిపిసిఎల్, దాని ఐదు అనుబంధ సంస్థల ఉద్యోగులు ఆరు నెలల పాటు సమ్మెలు చేయకుండా యుపి ప్రభుత్వం నిషేధించింది. ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ (ఎస్మా) నిబంధనల కింద ఈ నిషేధ ఉత్తర్వులు జారీ చేసింది.

# మానవ హక్కులకు పెనుముప్పు

న్యూఢిల్లీ : మానసిక ఆరోగ్యం, సైబర్ నేరాలు, వాతావరణ మార్పులు వంటి సమస్యలు మానవ హక్కులకు ముప్పుగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ వృద్ధి చెందుతున్న గిగ్ ఎకానమీతో గిగ్ వర్కర్ల మానసిక ఆర్యోగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్న విషయాన్ని వ్యాపారవేత్తలు గ్రహించాలని ఆమె సూచించారు. అలాగే కృత్రిమ మేధస్సు (ఎఐ) వినియోగం గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని కూడా తెలిపారు. మానవ జీవితాలకు ఎఐ వినియోగంతో మంచి, చెడు కూడా జరుగుతుందని చెప్పారు. డిజిటల్ యుగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ బెదిరింపులు, డీప్‌ఫేక్‌లు, గోప్యతా సమస్యలు, నకిలీ సమాచారం వ్యాప్తి వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు.


# జస్టిస్ యాదవ్ వ్యాఖ్యలపై సుప్రీం ఆరా



న్యూఢిల్లీ : విహెచ్‌పి కార్యక్రమంలో అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు దృష్టి సారించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక అందచేయాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది. ఈ నెల 8న విహెచ్‌పి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ యాదవ్ ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) సమర్థిస్తూ వ్యాఖ్యానించడంతో పాటు పరోక్షంగా ముస్లింలపై విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. 'మన పిల్లలకు పుట్టినప్పటి నుంచి దయ, సహనం అలవాటు చేస్తాం. వాళ్లు పిల్లల ముందే జంతువులను వధిస్తారు. అలాంటప్పుడు వారికి దయ, సహనం ఎలా అలవడతాయని' అంటూ ఆయన పేర్కొన్నారు. ఇది హిందూదేశమని, మెజారిటీ ప్రజలు అనుకున్నట్టుగానే భారత్ నడుస్తుందని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# ఆర్థిక చోదకశక్తిగా చైనా

## ప్రపంచ ఆర్థిక సంస్థల అధినేతల సమావేశంలో జిన్‌పింగ్



బీజింగ్ : ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను ఈ ఏడాది కూడా సాధించడం ద్వారా ప్రపంచ ఆర్థికాభివృద్ధికి అతిపెద్ద చోదకశక్తిగా తాము నిలవనున్నామని చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. ప్రధాన అంతర్జాతీయ ఆర్థిక సంస్థల అధినేతలతో మంగళవారం బీజింగ్‌లో నిర్వహించిన '1 ప్లస్ 10' చర్చల సందర్భంగా ఆయన ప్రసంగించారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు అధ్యక్షులు దిల్మా రౌసెఫ్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివివా, ప్రపంచ బ్యాంకు గ్రూప్ అధ్యక్షులు అజరు బంగా, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) డైరెక్టర్ జనరల్ నగోజి ఒకొంజో ఐవెలా సహా పది అగ్రశ్రేణి ప్రపంచ ఆర్థిక సంస్థల అధినేతలు ఏకకాలంలో ఈ చర్చల్లో పాల్గొన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ మూడో ప్లీనరీ సెషన్ దృష్టి సారించిన అంశాలను ఈ సందర్భంగా జిన్‌పింగ్ తెలియజేశారు.


ప్రత్యేకించి చైనా ఇటీవల తీసుకొచ్చిన ప్రధాన విధానపర నిర్ణయాలను ఆయన ప్రస్తావించారు. 40 ఏళ్ల సుస్థిర, పురోగామి అభివృద్ధి అనంతరం చైనా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన అభివృద్ధి సాధించే లక్ష్యాలపై దృష్టి సారించిందన్నారు. ప్రపంచ వాణిజ్య ప్రగతిలో చైనా ఒక్కటే 30 శాతం వాటాతో చోదకశక్తిగా నిలిచిందన్నారు. బయట ప్రపంచానికి చైనా మరింతగా తలుపులు తెరవనుందన్నారు. వాణిజ్య రంగంలో మరిన్ని అవకాశాలు కల్పించి, ఆదాయాలు, లాభాలను ఇతర దేశాలతో కలసి పంచుకోవటానికి ఏమాత్రం వెనుకాడబోమని జిన్‌పింగ్ చెప్పారు. స్థిరమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరాభివృద్ధి సాధించే క్రమంలో విభేదాల పరిష్కారానికి అమెరికా ప్రభుత్వంతో అర్థవంతమైన చర్చలకు, సహకార విస్తృతికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే తరహాలో చైనాతో కలసి పని చేసేందుకు అమెరికా వైపు నుంచి కూడా కృషి జరగాలని చైనా కోరుకుంటుందన్నారు. వాణిజ్యం, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఆంక్షలు, యుద్ధాలకు తావు లేదని, ఇందులో విజేతలంటూ ఎవ్వరూ ఉండరని చైనా అధినేత ఉద్ఘాటించారు. దశాబ్దకాలంగా తాము దిగ్విజయంగా చేపడుతున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) పురోగతి గురించి కూడా జిన్‌పింగ్ ప్రస్తావించారు.

# అసాధారణ వేగంతో విస్తరిస్తున్న విశ్వం !

న్యూయార్క్ : విశ్వం ఊహించిన దానికన్నా అసాధారణ వేగంతో విస్తరిస్తోందని వెబ్ టెలిస్కోప్ డేటా ధ్రువీకరించింది. నాసాకు చెందిన జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ రెండేళ్ళపాటు ఇచ్చిన డేటా గతంలో హబుల్ రోదసీ టెలిస్కోప్ ఇచ్చిన డేటాతో సరిపోలుతోంది. విశ్వం విస్తరించే రేటు దాదాపు 8శాతం వేగంగా వుందని గతంలో హబుల్ పేర్కొంది. వందల కోట్ల సంవత్సరాల కాలంలో కాస్మోస్ కాంతి కిరణాల్లో తొలినాటి పరిస్థితులు, తదనంతర కాలంలో పరిణామ క్రమం గురించి ఖగోళ భౌతిక శాస్త్రవేత్తలు తెలుసుకున్న సమాచారం ప్రాతిపదికగా కన్నా చాలా వేగంగా విశ్వం విస్తరిస్తోందని భావించారు. అందుకే ఈ తేడాను హుబుల్ టెన్షన్‌గా పిలుస్తారు. మన దగ్గర గల అత్యుత్తమ సిద్ధాంతాలు పేర్కొన్నదాని కన్నా చాలా వేగంగా విశ్వం విస్తరిస్తోందని మేరీల్యాండ్‌లోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త ఆడమ్ రీస్ పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలోని బృందం చేసిన అధ్యయన నివేదికను అస్ట్రో ఫిజికల్ జర్నల్‌లో సోమవారం ప్రచురించారు. ఇప్పటివరకు విశ్వం గురించి మన అవగాహనలో కొంత భాగం కోల్పోయినట్లు కనిపిస్తోందని రీస్ పేర్కొన్నారు. ప్రధానంగా రెండు అంశాలు – కృష్ణ బిలం, కృష్ణ శక్తి (డార్క్ మేటర్, డార్క్ ఎనర్జీ) గురించి మనం విస్మరించామని, కానీ అవే ఈ విశ్వంలో 96శాతం వున్నాయని అన్నారు. అందువల్ల ఇదేమీ చిన్న విషయం కాదన్నారు. 13–14 వందల కోట్ల సంవత్సరాల క్రితం సంభవించిన బిగ్ బ్యాంగ్‌తో ఈ విశ్వం ఆవిర్భవించింది, అప్పటి నుండి క్రమంగా విస్తరిస్తూనే వస్తోంది.

# ఎట్టకేలకు బోనెక్కిన నెతన్యాహు

## అవినీతి కేసులో కోర్టు విచారణకు హాజరు



టెల్ అవీవ్ : యుద్ధోన్మాద దాడులతో, నియంతృత్వ పోకడలతో రెచ్చిపోతున్న ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు ఎట్టకేలకు బోనెక్కాల్సివచ్చింది. అయితే యుద్ధనేరాలకు సంబంధించిన కేసులో కాదు. అవినీతి మకిలీ పులుముకున్న నేరాభియోగాలపై ఆయన కోర్టు బోనెక్కాల్సివచ్చింది. తనపై వచ్చిన అవినీతి అభియోగాలకు సంబంధించి తొలిసారిగా నెతన్యాహు విచారణకు హాజరయ్యారు. ఇతర సాక్షుల మాదిరిగానే నెతన్యాహుకు కూడా కొన్ని సదుపాయాలు వుంటాయని, ఆయన కూర్చుని లేదా నిల్చుని ఎలాగైనా సాక్ష్యమివ్వవచ్చని న్యాయమూర్తుల్లో ఒకరు తెలిపారు. అవినీతి, విశ్వాస ఉల్లంఘన, ముడుపులు స్వీకరించడం ఇలా మూడు వేర్వేరు కేసుల్లో ఆయనపై విచారణ జరగనుంది. కిక్కిరిసిన కోర్టు గదిలోకి వచ్చిన నెతన్యాహు చాలా సాధారణంగా కనిపించారు. తనకు తన కుటుంబానికి సంబంధించిన వార్తలను సానుకూలంగా ప్రచురించినందుకు ప్రతిఫలంగా మీడియా పెద్దలకు నిబంధనల్లో సడలింపులు ఇచ్చారని కూడా ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హాలివుడ్ నిర్మాత వ్యక్తిగత, వ్యాపార ప్రయోజనాల కోసం సహకరించినందుకు ప్రతిగా వేలాది డాలర్ల విలువైన సిగార్లు, షాంపేన్‌లు ముడుపులుగా అందుకున్నారని అభియోగాలున్నాయి. అయితే తానెలాంటి తప్పులు చేయలేదని నెతన్యాహు వాదిస్తున్నారు. ఇవన్నీ తనకు వ్యతిరేకంగా వుండే మీడియా పన్నిన కుట్రలుగా పేర్కొన్నారు. తన సుదీర్ఘ కాల పాలనకు తెర దించేయాలనే లక్ష్యంతోనే కక్ష సాధింపుతో ఇవన్నీ జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. అయితే గాజాలో దాడుల కారణంగా అంతర్జాతీయంగా నెతన్యాహుపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అలాగే అంతర్జాతీయ న్యాయస్థానం కూడా ఆయన అరెస్టుకు వారంట్లు జారీ చేసింది. ఇటువంటి సమయంలో నెతన్యాహు ఈ విచారణను ఎదుర్కొనాల్సిరావడం గమనార్హం.

# సిరియాపై దురాక్రమణకు యత్నం

దమాస్కస్ : తిరుగుబాటు అనంతరం సిరియాలో నెలకొన్న అనిశ్చితిని ఆసరా చేసుకుని ఇజ్రాయిల్ ఆ దేశంపై దురాక్రమణపూరిత దాడులకు పూనుకుంది. సిరియాకు చెందిన గొలాన్ హైట్స్ బఫర్ జోన్‌ను కబళించేందుకు ఇజ్రాయిల్ సైన్యం ఆ ప్రాంతంలోకి చొరబడింది. రసాయనిక ఆయుధాలు ఉన్నాయని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ గొలాన్ హైట్స్ పై పెద్దయెత్తున వైమానిక దాడులకు పాల్పడుతోంది. సిరియా నౌకలను, మిలటరీ గోదాములను ధ్వంసం చేసింది. రాజధాని దమాస్కస్ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిశోధనా కేంద్రాలు, మిలటరీ ప్రాంతాలపై కూడా దాడులు చేస్తోంది. అసద్ ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత ఇజ్రాయిల్, గోలన్ హైట్స్‌పై దండెత్తింది. గడచిన 48గంటల్లో దాదాపు 250 వైమానిక దాడులు జరిపినట్లు ఎస్ఓహెచ్ఆర్ తెలిపింది. ఇది పరిమితమైన, తాత్కాలిక చర్యగా ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. సిరియా గోలన్ హైట్స్‌లోని నిస్సైనికీకరణ మండలాన్ని స్వాధీనం చేసుకున్న ఇజ్రాయిల్ చర్యలను అరబ్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ దాడులు, 1974 నాటి ఒప్పందాన్ని దారుణంగా ఉల్లంఘించడమేనని ఈజిప్ట్ విమర్శించింది. అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా సిరియా ప్రాదేశిక సమగ్రతను దారుణంగా దెబ్బతీశారని పేర్కొంది. ఈ దాడులపై తక్షణమే నిర్దిష్ట వైఖరి తీసుకోవాలని భద్రతా మండలిని కోరింది. సిరియాలో శాంతి, సుస్థిరత పునరుద్ధరణకు గల అవకాశాలను దెబ్బతీసేలా ఇజ్రాయిల్ దాడులు ఉన్నాయని సౌదీ అరేబియా పేర్కొంది. ఇదొక ప్రమాదకరమైన పరిణామమని కతార్ విమర్శించింది. ఇజ్రాయిల్ దురాక్రమణ చర్యలను తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయిల్ అనుసరించే ఇటువంటి విధానాల వల్ల ఈ ప్రాంతంలో మరింత హింస పెచ్చరిల్లుతుందని హెచ్చరించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను, అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ బాహాటంగా ఉల్లంఘిస్తోందని కువైట్ విమర్శించింది. సిరియాపై ఇజ్రాయిల్ దురాక్రమణ తమకెంత మాత్రమూ సమ్మతం కాదని జోర్డాన్ పేర్కొంది. గొలాన్, దాని చుట్టుపక్కల ప్రాంతాలతో కూడిన బఫర్ జోన్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాక్ ఖండించింది. దురాక్రమణదారు ఇజ్రాయిల్ చర్యలను అరబ్ లీగ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

# 40 పేజీల లేఖ రాసి

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

బెంగళూరు: 40 పేజీల లేఖ రాసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అతుల్ సుభాష్ (34) ఒక కంపెనీలో ఐటీ డైరెక్టర్‌గా పని చేస్తూ మారతహళ్లిలోని మంజునాథ లేఅవుట్లో ఉంటున్నారు. అతుల్‌తో గొడవపడిన అతని భార్య ఉత్తరప్రదేశ్‌లోని పుట్టింటికి వెళ్లి, అక్కడ తన భర్తపై ఫిర్యాదు చేసింది. ఈక్రమంలో గత ఆదివారం అర్ధరాత్రి అతుల్ సుభాష్ ఏకంగా 40 పేజీల లేఖ రాసి బెంగళూరులోని ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. మరణానికి ముందుగా సుభాష్ లేఖ రాశారు. భార్యతో తాను అనుభవిస్తున్న మానసిక క్షోభకు సంబంధించి రాసిన లేఖను ఇ–మెయిల్ ద్వారా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, తన కార్యాలయం అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులకు పంపించారు. అనంతరం తన నివాసంలో ఆదివారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు మంగళవారం గుర్తించారు. అతను రాసిన లేఖ ప్రకారం.. భార్యతో కలిసి ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కాకపోవడంతో ఆవేదనకు గురైనట్లు పోలీసులు భావిస్తున్నారు. తన నాలుగేళ్ల కుమార్తె కోసం ఇప్పటికే కొని ఉంచిన బహుమతిని అందించాలని, ఇంటి తాళం ఎక్కడ పెట్టాడనే అంశాలనూ ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అయితే సుభాష్ బలవన్మరణానికి మూడు రోజుల నుంచి ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. శవ పరీక్షలు పూర్తి చేసి, మృతదేహాన్ని అతుల్ సుభాష్ కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గుప్పెడు ఈ గింజలు తింటే చాలు గుండె పదిలం..!



శీతాకాలం అంటేనే జలుబు, దగ్గుతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. దీంతో పాటు వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. ఇందుకు ప్రధాన కారణం శరీరంలో ఇమ్యూనిటీ లోపించడమే. అందుకే చలికాలంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి అంటుంటారు ఆరోగ్య నిపుణులు. ఈ సీజన్‌లో బెస్ట్ ఫుడ్ అంటే పిస్తా అని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. చలకాలంలో క్రమం తప్పకుండా పిస్తా తినడం వల్ల ఊహించని అద్భుతమైన ప్రయోజనాలు పొందుతారని అంటున్నారు. అవేంటో చూద్దాం రండి..! పిస్తాలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, ప్రొటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ బయటకు పంపి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పిస్తా పప్పు తినడం వల్ల మీ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. పిస్తాలో విటమిన్ సి, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, ప్రొటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు ఉంటాయి. పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ బయటకు పంపి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పిస్తా పప్పు తినడం వల్ల మీ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. పిస్తాపప్పులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ తినడం వల్ల మీ ఇమ్యూనిటీ బలంగా ఉంటుంది. పిస్తాపప్పులో బయోటిన్ పుష్కలంగా లభిస్తుంది. ఇది జుట్టు రాలడం, చుండ్రు, పొడిబారడం వంటి అనేక సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. పీచు, నీరు పుష్కలంగా ఉండే పిస్తా పప్పు తినడం వల్ల పొట్ట చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. దీని కారణంగా బరువు తగ్గుతారు. ఆరోగ్యవంతమైన వయోజన వ్యక్తి రోజూ కనీసం 4 నుంచి 4 పిస్తాపప్పులు తినడం మంచిది. వీటి కంటే ఎక్కువగా తినకూడదు. ఇందులో హెల్తీ కొలాజెన్ ఉంటుంది. తగిన మోతాదులో తీసుకుంటూ ఆరోగ్యంతో పాటు అందానికి కూడా మేలు చేస్తుంది. పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. దీంతో బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఫెనోలిక్ కాంపౌండ్, కెరోటినాయిడ్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.



## చపాతీలు నేరుగా గ్యాస్ మంటపై కాలుస్తున్నారా..!

ఈ రోజుల్లో చాలా మంది రోటీ, పుల్కా వంటివి ఎక్కువగా తింటున్నారు. ఎందుకంటే.. వరి అన్నంతో కలిగే సైడ్ ఎఫెక్ట్‌పై చాలా మంది అవగాహన పెంచుకుంటున్నారు. అయితే, చపాతీ, రోటీలు తయారు చేసేందుకు ఎక్కువ మంది వాటిని నేరుగా గ్యాస్ మంట మీద కాల్చటం చేస్తున్నారు. కానీ, ఇది సరైనది కాదు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇలా కాల్చిన రోటీలు తింటే ఆరోగ్యం డేంజర్‌లో పడుతుందని హెచ్చరిస్తున్నారు. రొట్టెలు భారతీయ ఆహారంలో భాగం. దక్షిణాదిలో కొంత తక్కువగానే తీసుకున్నా.. ఉత్తరాదిలో మాత్రం రొటీలను ఎక్కువగా తింటారు. అయితే.. వీటిని చాలా మంది పెనంపై కాకుండా నేరుగా మంటపైనే కాల్చుతుంటారు. ఇది చాలా ప్రాంతాల్లో సాధారణమే అయినప్పటికీ ఇలా రొట్టెలను నేరుగా మంటపై కాల్చడం వల్ల క్యాన్సర్? వచ్చే అవకాశాలు ఉన్నట్టు పరిశోధనలో తేలింది. చపాతీ, రోటీ వంటివి ఏదైనా సరే నేరుగా గ్యాస్ మంటపై అధిక ఉష్ణోగ్రతల వద్ద కాల్చడం వల్ల పెను ప్రమాదం ఉంచివుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల కొన్ని హానికరమైన పదార్థాలు ఉత్పత్తి అవుతాయని, ఇవి మానవ శరీరానికి ప్రమాదమని చెబుతున్నారు. రోటీలను నేరుగా స్టౌ పై పెట్టి కాల్చడం వల్ల క్యాన్సర్ వస్తుందని చెబుతున్నారు. ఎక్కువ మంటపై వంట చేయడం వల్ల క్యాన్సర్ కారకాలను ఉత్పత్తి చేస్తుందని సూచిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతపై వండడం వల్ల క్యాన్సర్?కు కారణమయ్యే అకిలామైడ్, హెటెరోసైక్లిక్ అమైన్‌లు, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్‌లు కూడా ఉత్పత్తి అవుతాయని వైద్యులు చెబుతున్నారు. నల్లగా మారిన భాగాలలో హానికరమైన కార్బన్ సమ్మేళనాలు ఉండే అవకాశం ఉంది. వీటి వల్ల శ్వాసకోశ సమస్యలు , గుండె సమ్యలతో పాటు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. జీర్ణ సమస్యలు, లేదంటే ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఇలా నేరుగా గ్యాస్ మంటపై కాల్చిన చపాతి, రోటీ తినడం వల్ల వారి పరిస్థితి మరింత దిగజారిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. జీర్ణ సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సలహా మేరకు తినండి.

## అరటిపండును ఖాళీ కడుపుతో తింటున్నారా..?



అయితే.. అరటిపండును పరిమిత పరిమాణంలో తింటే అది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. అటువంటి పరిస్థితిలో చాలా మంది ఈ పండుతో రోజును ప్రారంభిస్తారు. ముఖ్యంగా పాలు – అరటిపండు కలిపి తినడం అల్పాహారంలో ఒక భాగం.. ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. కానీ.. కొన్ని సమస్యలున్న వారు అరటి పండును ఉదయాన్నే తినడం మానుకోవాలి. ఎక్కువమంది ఇష్టంగా తినే పండ్లలో అరటి పండు ఒకటి. అరటి పండులో ఎన్నో పోషకాలున్నాయి.. రోజూ ఒక మీడియం అరటిపండు తీసుకోవడం వల్ల విటమిన్.. రోజువారీ విలువలో 33% వరకు కవర్ చేయవచ్చు. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం, కాల్షియం, ఇతర విటమిన్లు వంటి కీలక పోషకాలున్నాయి.. అరటి జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి మంచిది.. అరటి పండ్లలో ఎక్కువగా ఉండే పెక్టిన్ పేగు పనితీరును మెరుగుపరుస్తుంది. పేగులోని ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు సహకరిస్తుంది. అందులో ఉండే కరిగిపోయే గుణమున్న ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచడంతోపాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే.. అరటిపండును పరిమిత పరిమాణంలో తింటే అది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. అటువంటి పరిస్థితిలో చాలా మంది ఈ పండుతో రోజును ప్రారంభిస్తారు. ముఖ్యంగా పాలు–అరటిపండు కలిపి తినడం అల్పాహారంలో ఒక భాగం.. ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. అయితే.. కొందరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటిపండును తినకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఖాళీ కడుపుతో ఎలాంటి వారు అరటి పండు తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి. అరటిపండు చాలా సరసమైన ధరకు లభించే పోషకాహార పండు.. ఇది అన్నికాలలలో సులభంగా లభిస్తుంది. ఇది ఆకలిని తీర్చడమే కాకుండా శరీరానికి శక్తిని అందిస్తుంది. బరువు పెరగాలనుకునే వారు ఈ పండును ఎక్కువగా తీసుకుంటారు. అయితే, చాలా మంది ఆరోగ్య నిపుణులు ఉదయం ఖాళీ కడుపుతో తినడానికి నిరాకరిస్తారు. పొట్ట సమస్యలతో బాధపడేవారు: ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటిపండు తినడం వల్ల ఎసిడిటీ లేదా గ్యాస్ వస్తే, దానికి దూరంగా ఉండటం మంచిది.. లేకుంటే కడుపు సమస్యలు పెరిగే అవకాశం ఉంది. వాస్తవానికి, ఇది కార్బోహైడ్రేట్లకు గొప్ప మూలం.. కాబట్టి కొన్నిసార్లు ఇది జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, వాంతులు, కడుపు నొప్పి, అనేక ఇతర సమస్యలు సంభవించవచ్చు. మీరు దానిని తినవలసి వస్తే, ఇతర ఆహారాలతో కలిపి తినండి.

## ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లను తింటున్నారా?



తియ్యటి రుచితో ఉండే అంజీర్ పండ్లలో ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా నిండివున్నాయి. అంజీర్ పండ్లను ఉదయం, సాయంత్రం ఏ సమయంలోనైనా తీసుకోవచ్చు. లేదా రెండు పూటలూ తక్కువ మోతాదుతో తీసుకోవచ్చు. అయితే ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర పండ్లను తీసుకుంటే ఏమవుతుందో తప్పక తెలుసుకోవాలంటున్నారు ఆరోగ్య నిపుణులు..అదేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఉదయాన్నే ఖాళీ పొట్టతో అంజీర్ తినడం వల్ల దాని సహజ చక్కెరల కారణంగా త్వరగా శక్తిని పొందవచ్చు. ముఖ్యంగా శరీరంలో శక్తిని అందించే కార్బోహైడ్రేట్లు. అత్తి పండ్లతో పాలు తీసుకోవడం మంచి శక్తి వనరు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం ద్వారా రోజంతా శక్తివంతంగా ఉంటారు. అంజీర్ పండ్లలో కాల్షియం ఎక్కువ శాతం ఉంటుంది. దీంతో అంజీర్ పండ్లు తింటే ఎముకలకు ఎంతో మేలు చేస్తుంది. నిత్యం అంజీర్ పండ్లు తింటే ఎముకలు ధృడంగా ఉంటాయి. ఎముకల బలహీనత సమస్య ఉన్నవారు రోజు 2-3 పండ్లను తింటే ఆ సమస్యకు చెక్ పెట్టవచ్చు. శరీరంలో ఉన్న మలినాలను తొలగించడంలో అంజీర్ పండ్లు సమర్థవంతంగా పనిచేస్తాయి. అంజీర్ పండ్లలో పొటాషియం, సోడియం, ఫాస్పారిక్ ఆమ్లం, ఐరన్, విటమిన్లు వంటి అనేక పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఖాళీ కడుపుతో అంజీర పండ్లను తినడం వల్ల రక్తపోటు సమస్యలు రావు. రక్తపోటును ఇది అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే పొటాషియం మరియు యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రక్తపోటును నియంత్రిస్తాయి. అలాగే గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అంజీర్‌తో పొట్టకు చాలా మేలు జరుగుతుంది. ఇందులో ఎక్కువ మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియ సరిగా ఉండడానికి బాగా పనిచేస్తుంది. అసిడిటీ, అజీర్ణం, గ్యాస్ మొదలైన సమస్యల నుంచి విముక్తి పొందుతారు. ప్రతి రోజు 2-3 అంజీర్ పండ్లను తేనెతో కలిపి తీసుకుంటే కడుపు ఖాళీ అవుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా దరి చేరవు. అంజీర్ పండ్లు తింటే ఆరోగ్యమే కాకుండా అందంగా మారతారు. మొటిమలతో ఇబ్బందులు పడుతున్నవారికి అంజీర్ పండ్లతో ఆ సమస్యకు చెక్ పెట్టవచ్చు. అంజీర్ పండ్లను మెత్తగా నూరి ఆ పేస్ట్‌ను మొటిమలకు అప్లై చేయాలి. ఆకులు కూడా వాడవచ్చు. 20 నిమిషాల తర్వాత ముఖాన్ని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే ముఖంపై మొటిమలు, మచ్చలు మాయం అవుతాయి.

## పిజ్జా, బర్గర్లు తెగ లాగించేస్తున్నారా?

నేటి కాలంలో అధిక మంది ఫాస్ట్ ఫుడ్ కి అలవాటు పడుతున్నారు. ముఖ్యంగా పిజ్జాలు, బర్గర్లు వేళా పాళా లేకుండా లాగించేవారు మన చుట్టూ చాలా మందే ఉన్నారు. అయితే ఇలాంటి వారికి పరిశోధకులు షాకింగ్ న్యూస్ చెప్పారు. పిజ్జా, బర్గర్లు, మోమోస్ వంటి అనారోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల 50 ఏళ్లు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో జీర్ణ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఇటీవల ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ యూనివర్సిటీలో రెడ్ మీట్, ప్రాసెస్డ్ మీట్, ఫాస్ట్ ఫుడ్, షుగర్ డ్రింక్స్, ఆల్కహాల్ వంటి అనారోగ్యకరమైన ఆహార పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై పరిశోధన నిర్వహించగా, వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని తేలింది. పిజ్జా, బర్గర్లు, మోమోస్ వంటి ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల శరీరంలో మంట పెరుగుతుందని, దీని వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం పెద్దప్రేగు క్యాన్సర్ కేసుల పెరుగుదల 50 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్నవారిలోనే ఎక్కువగా కనిపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రాసెస్ చేసిన ఆహారం, వేయించిన ఆహారాలు, చక్కెర పానీయాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఎందుకంటే ఈ ఆహారాలలో కొవ్వు, చక్కెర అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో మంట, క్యాన్సర్ కారకాలను పెంచుతాయి.

ఈ ఫాస్ట్ ఫుడ్స్ రసాయనాలు, కృత్రిమ సంకలితాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని జీవక్రియను అసమతుల్యత చేస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కణాలను దెబ్బతీయడం ద్వారా క్యాన్సర్ కణాలను పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, తక్కువ చక్కెర, ఆల్కహాల్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## డయాబెటిస్ రోగులు పల్లీలు తింటే ఏమవుతుంది?

వేరుశెనగల్లో ప్రోటీన్, ఫైబర్, అవసరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.. వాస్తవానికి.. ఇంట్లో ఖాళీగా ఉన్నా.. బోర్ కొడుతున్నా.. టీవీ చూస్తున్నా.. లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు.. మనం వేరుశెనగలు తినడానికి ఇష్టపడతాము.. అయితే ఈ సూపర్‌ఫుడ్ డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందా..? హాని చేస్తుందా..? నిపుణులు ఏం చెబుతున్నారంటే.. మధుమేహం కేసులు పెరుగుతున్నాయి.. లక్షలాది మంది డయాబెటిస్ తో బాధపడుతున్నారు.. ఒకప్పుడు వృద్ధులలో కనిపించే ఈ వ్యాధి .. చిన్న వయస్సు వారిని కూడా వదిలిపెట్టడం లేదు.. ఇలాంటి పరిస్థితుల్లో షుగర్ వ్యాధిగ్రస్తులు ఎప్పుడు ఏం తినాలి.. ఏమి తినకూడదు అనే సందిగ్ధంలో ఉంటారు. ఎందుకంటే ఇందులో చిన్న పొరపాటు జరిగినా రక్తంలో చక్కెర స్థాయి ఒక్కసారిగా పెరిగిపోతుంది. మధుమేహంలో కిడ్నీ వ్యాధి, గుండె జబ్బులు, కంటిచూపు బలహీనపడే ప్రమాదం ఉంది. కొంతమందికి ఈ సంక్లిష్ట వ్యాధి సమయంలో వేరుశెనగలు తినవచ్చా లేదా..? తింటే ఏమవుతుంది అనే ప్రశ్న తలెత్తుతుంది. వేరుశనగల్లో ప్రోటీన్, ఫైబర్, అవసరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి.. వాస్తవానికి.. ఇంట్లో ఖాళీగా ఉన్నా.. బోర్ కొడుతున్నా.. టీవీ చూస్తున్నా.. లేదా ప్రయాణంలో ఉన్నప్పుడు.. మనం వేరుశెనగలు తినడానికి ఇష్టపడతాము.. అయితే ఈ సూపర్‌ఫుడ్ డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుందా..? హాని చేస్తుందా..? డయాబెటిస్ రోగులు వెరుశనగలు తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకోండి.. బ్రిటీష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయాన్నే వేరుశెనగ తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది. అదనంగా, మెగ్నీషియం వేరుశెనగలో ఉంటుంది.. ఇది డయాబెటిస్‌లో ప్రయోజనకరంగా ఉంటుంది. దీనితో పాటు, డయాబెటిక్ రోగులకు ముఖ్యమైన వేరుశెనగ తినడం వల్ల అనేక ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూడండి.. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: వేరుశెనగ తినడం వల్ల మన సిరల్లో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. ఎందుకంటే ఇందులో ఫైబర్, ప్రోటీన్, మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. డయాబెటిక్ రోగులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి, వారు తప్పనిసరిగా వేరుశెనగ తినాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332